11-10Pg1exHMNWJQEBPRCKLT.qxdO*P:11-10Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 7:08 AM Page 1





తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

11-10-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 252 పేజీలు: 16 వెల: 8.00







11-10pg2exHMNWJQEGRKLCT.qxd:11-10pg2exHMNWJQEGRKLCT.qxd 1/1/02 8:03 AM Page 1



# 34% పైగా అవకాశం

>> సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రులు డోలా బాలశ్రీ వీరాంజనేయ స్వామి, సత్యకుమార్ యాదవ్, కొలుసు పార్థసారథి, ఎస్. సవిత, గుమ్మిడి సంధ్యారాణి, వంగలపూడి అనిత తదితరులతో కలసి మంత్రి అచ్చెన్నాయుడు ప్రచార విభాగంలో పాత్రికేయులతో మాట్లాడుతూ మంత్రి మండలి నిర్ణయాలను వివరించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బిసిలు పార్టీకి అండగా నిలిచారని, ఎన్టీ రామారావు, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వాల్లో బిసిల రాజకీయ సాధికారతకు కీలక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. బీసీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.

**ఎన్టీఆర్, చంద్రబాబు హాయాంలో బిసీలకు రిజర్వేషన్ల పెంపు**

1987లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు బిసిలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించారని అచ్చెన్న తెలిపారు. అనంతరం 1995లో పంచాయతీరాజ్ చట్టానికి సవరణలు చేసి, అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిసి రిజర్వేషన్లను 34 శాతానికి పెంచారని పేర్కొన్నారు. తదనంతరం వచ్చిన ప్రభుత్వాలు కూడా ఈ రిజర్వేషన్ల ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాయని తెలిపారు. అయితే, 2019లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించిందని విమర్శించారు. దీనివల్ల వివిధ స్థాయిల్లో సుమారు 17 వేల రాజకీయ పదవులను బిసిలు కోల్పోయారని ఆరోపించారు. బిసి రిజర్వేషన్లను 34 శాతానికి పునరుద్ధరించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, గతంలో ఉన్న చట్టపరమైన నిబంధనల ఆధారంగా 34 శాతం రిజర్వేషన్లకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. అయితే, న్యాయస్థానాల్లో ఎదురైన అభ్యంతరాల నేపథ్యంలో సుప్రీంకోర్టును ఆశ్రయించి, చట్టబద్ధంగా బీసీలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించిందని వివరించారు.

**ప్రత్యేక కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్ల ఖరారు...**

బిసి రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. 2026 ఫిబ్రవరి 19న జారీ చేసిన జీవో నెం. 3 ద్వారా సీనియర్ ఐఎఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ప్రత్యేక కమిషన్‌ను నియమించినట్లు పేర్కొన్నారు. ఈ కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలు, జిల్లాలు, సామాజిక వర్గాల నుంచి సమాచారం సేకరించి, స్థానిక సంస్థల వారీగా బిసిల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు నివేదిక సమర్పించిందని తెలిపారు. కమిషన్ సిఫార్సులను పరిశీలించిన అనంతరం మంత్రివర్గం ఆమోదం తెలిపిందని, తదుపరి చర్యల కోసం ఎన్నికల సంఘానికి పంపినట్లు వివరించారు. కమిషన్ సిఫార్సుల ప్రకారం స్థానిక సంస్థల స్వభావాన్ని బట్టి వేర్వేరు యూనిట్లను ప్రాతిపదికగా తీసుకొని రిజర్వేషన్లు నిర్ణయించినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు గ్రామ పంచాయతీని, సర్పంచ్ పదవులకు మండల పరిధిలోని గ్రామ పంచాయతీలను, ఎంపిటిసి పదవులకు సంబంధిత ప్రాంతీయ యూనిట్‌ను, జెడ్పీటిసి, జిల్లా పరిషత్ చైర్మన్ పదవులకు నిర్దేశిత జిల్లా లేదా రాష్ట్ర స్థాయి యూనిట్లను పరిగణనలోకి తీసుకున్నట్లు వివరించారు. పట్టణ స్థానిక సంస్థల్లో వార్డు సభ్యులు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, మేయర్లకు కూడా సంబంధిత యూనిట్ల ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు తెలిపారు.

**స్థానిక సంస్థల వారీగా బిసి రిజర్వేషన్ల వివరాలు.**

ప్రత్యేక కమిషన్ నివేదిక ప్రకారం బిసిలకు ప్రతిపాదించిన రిజర్వేషన్ల వివరాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడిస్తూ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు 26.73 శాతం, గ్రామ పంచాయతీ సర్పంచులకు 27.95 శాతం, ఎంపిటిసిలకు 25.55 శాతం, ఎంపిపిలకు 24.60 శాతం, జెడ్పీటిసిలకు 24.60 శాతం, జిల్లా పరిషత్ చైర్మన్లకు 23.08 శాతం, పట్టణ స్థానిక సంస్థల వార్డు సభ్యులకు 32.78 శాతం, మున్సిపల్ చైర్‌పర్సన్లకు 33.02 శాతం, మేయర్లకు 35.29 శాతం రిజర్వేషన్లు ప్రతిపాదించినట్లు తెలిపారు.

ఈ గణాంకాల ప్రకారం స్థానిక సంస్థలన్నింటినీ కలిపి బిసిలకు సగటున 28.18 శాతం రిజర్వేషన్లు లభిస్తున్నాయని తెలిపారు. కొన్ని యూనిట్లలో శాతం తక్కువగా కనిపించినప్పటికీ, ఆయా ప్రాంతాల్లోని జనాభా వివరాలు, కమిషన్ సిఫార్సులు, చట్టపరమైన పరిమితుల ఆధారంగా రిజర్వేషన్లు నిర్ణయించినట్లు వివరించారు. బిసిలకు రాజకీయ ప్రాతినిధ్యం తగ్గకుండా ఉండేందుకు, 34 శాతం కంటే తక్కువ రిజర్వేషన్లు ఉన్న చోట్ల కూటమి భాగస్వామ్య పార్టీలు పార్టీ పరంగా 34 శాతానికి పైగా అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నాయని స్పష్టం చేశారు.

**ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లకు భంగం కలగకుండా చర్యలు....**

రిజర్వేషన్ల ఖరారులో ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిగా గౌరవిస్తూ, 2011 జనాభా లెక్కల ఆధారంగా వారికి కేటాయింపులు చేసినట్లు మంత్రి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను పరిగణనలోకి తీసుకున్న అనంతరం, వర్తించే చట్టపరమైన పరిమితులు మరియు న్యాయస్థానాల మార్గదర్శకాలకు అనుగుణంగా బిసి రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికలను సకాలంలో నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిన వెంటనే ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేందుకు కూటమి భాగస్వామ్య పార్టీలు సన్నద్ధమవుతున్నాయని తెలిపారు.

**బిసిల సాధికారతకు కూటమి ప్రభుత్వ కట్టుబడిఉంది....**

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ స్థానిక యూనిట్‌లోని జనాభా ఆధారంగా ఎస్సీ, ఎస్టీ, బిసి రిజర్వేషన్లను నిర్ణయించినట్లు తెలిపారు. మొదట ఎస్టీ, అనంతరం ఎస్సీ రిజర్వేషన్లను పరిగణనలోకి తీసుకొని, మిగిలిన రిజర్వేషన్ పరిధిలో బీసీలకు కేటాయింపులు చేసినట్లు వివరించారు. కొన్ని యూనిట్లలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల కారణంగా బిసిలకు చట్టబద్ధంగా కేటాయించగలిగే వాటా తగ్గే పరిస్థితులు ఉన్నప్పటికీ, బిసిలకు అదనపు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు పార్టీ పరంగా నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రత్యేక కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్లను ఖరారు చేసినట్లు తెలిపారు.

**బిసిలకు న్యాయం చేయడంలో రాజీ లేదు....**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ బిసిల సాధికారత కోసం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని తెలిపారు. బిసిలకు జాతీయ స్థాయిలో రాజ్యాంగపరమైన రక్షణ కల్పించడంలో ఎన్డీఏ ప్రభుత్వ పాత్రను గుర్తించాలని పేర్కొన్నారు. గతంలో బిసి రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి ఎందుకు తగ్గించారో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. న్యాయస్థానంలో అభ్యంతరాలు ఎదురైనప్పుడు, బిసిలకు న్యాయం చేసేందుకు ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో అనుసరించిన న్యాయపరమైన మార్గాలను పరిశీలించి, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేసి నివేదిక ఆధారంగా ముందుకు వెళ్లామని వివరించారు. కమిషన్ నివేదిక ప్రకారం చట్టబద్ధంగా లభించే రిజర్వేషన్లతో పాటు, బిసిలకు పార్టీ పరంగా అదనపు ప్రాతినిధ్యం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. బిసిలకు ఎక్కువ రాజకీయ అవకాశాలు కల్పించడం, స్థానిక సంస్థల ఎన్నికలను సకాలంలో నిర్వహించడం, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన ఆర్థిక వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ప్రభుత్వ ప్రాధాన్యాతలని ఆయన తెలిపారు.

బిసిల రాజకీయ సాధికారత, గ్రామీణాభివృద్ధి, పట్టణ మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రులు పేర్కొన్నారు. బిసిలకు న్యాయం చేసే విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, ఎస్. సవిత, గుమ్మిడి సంధ్యారాణి, వంగలపూడి అనిత తదితరులు పాల్గొన్నారు.



ఉత్తరాఖండ్‌లో చమోలీలో ఉన్న హేమకుండ్‌సాహెబ్ సిక్కు పుణ్యక్షేత్రంలో మంచుతో కప్పబడిన ప్రాంతాన్ని శుభ్రం చేస్తున్న కార్మికుడు

# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం

>> కూటమి అభ్యర్థుల గెలుపు బాధ్యత ఇన్‌ఛార్జ్ మంత్రులదే అని స్పష్టం చేశారు. మూడు పార్టీల మధ్య సమన్వయంతో ముందుకు వెళ్లాలని అన్నారు. స్థానిక పరిస్థితుల ఆధారంగా ఇన్‌ఛార్జ్ మంత్రులు సమన్వయం చేసుకోవాలన్నారు. ఏ ఒక్కటి ఓడిపోవడానికి వీలులేదని.. 100 శాతం స్థానాలు గెలుచుకొని తీరాల్సిందే అని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కొత్త నాయకత్వం వస్తుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. స్థానిక ఎన్నికలను మంత్రులు, ఎమ్మెల్యేలు సీరియస్‌గా తీసుకోవాలని కేబినెట్ సమావేశంలో సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఇక సమావేశంలో బిసి రిజర్వేషన్లపై రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదిక వివరాలను అధికారులు చదివి వినిపించారు.

గతంలో 34 శాతం రిజర్వేషన్ ఉంటే దానిని కదిలించిందని జగన్ అని.. ఆ తర్వాత హైకోర్టు కొట్టివేస్తే సుప్రీంకోర్టుకు వెళ్లలేదని చంద్రబాబు విమర్శించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లను బిసిలకు ఇస్తే.. అది అమలుకాకుండా కోర్టుకు వెళ్లారని మండిపడ్డారు. బిసిలకు రిజర్వేషన్ రాకుండా వైసీపీ అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసిలకు సాధ్యమైనంత ఎక్కువ రిజర్వేషన్ ఇద్దామని, పార్టీపరంగా 34 శాతం రిజర్వేషన్ ఇద్దామని ఈ సందర్భంగా సిఎం చెప్పుకొచ్చారు. వైసీపీ కోర్టుకు వెళ్లకుండా ఉంటే 34 శాతం రిజర్వేషన్ అమలు అయ్యేదని చెప్పుకొచ్చారు. గతంలో బిసిలకు రిజర్వేషన్ ఇచ్చే విషయంలో కూడా జగన్ తప్పులు చేశారని వ్యాఖ్యానించారు. అసలు కమిషన్ వేయకుండా జగన్ 34 శాతం రిజర్వేషన్ జిఒ ఇచ్చారని.. దీనితో ఆనాడు హైకోర్టు కొట్టివేసిందన్నారు. సర్ తర్వాతా వచ్చే ఓటర్ల జాబితాతో ఎన్నికలు నిర్వహించాలని జగన్ కోర్టుకు వెళ్లారని తెలిపారు.

**ఎల్‌నినో సమయంలో సామాన్యులకు ఇబ్బంది కలుగకూడదు**

ఎల్‌నినో సమయంలో సామాన్య ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సిఎం సూచించారు. రాష్ట్రంలో 34 శాతం లోటు వర్షపాతం ఉన్నప్పటికీ గత యేడాది నీటి నిల్వలు చేసుకోవడం వలన ఈ యేడాది కొంతవరకు బయటపడ్డామని చెప్పుకొచ్చారు. మంత్రులు ప్రేక్షకుల మాదిరిగా ఉండవద్దని.. కొత్త విషయాలు నేర్చుకోవాలన్నారు. కేంద్రంలో ఉన్న సంబంధిత శాఖ మంత్రితో టచ్‌లో ఉండాలని తెలిపారు. ఎమ్మెల్యేలకు నియోజకవర్గ అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులను సోమ, మంగళవారాలలో విడుదల చేస్తామని.. ఒక్కో నియోజకవర్గానికి కోటి రూపాయలు చెప్పున విడుదల చేయనున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఇక సమావేశంలో బిసి రిజర్వేషన్లపై రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదిక వివరాలను అధికారులు చదివి వినిపించారు.

# పర్యాటకానికి కొత్త రూపు

>> గైడ్ సౌకర్యం, ఏడాదంతా పర్యాటక శోభ ఉండేలా పర్యాటక ఉత్సవాల నిర్వహణ తదితర వినూత్న ప్రక్రియలతో మంత్రి కందుల దుర్గేష్ ఏపీ పర్యాటక రంగంలో సరికొత్త విప్లవం తెచ్చారు. మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక చొరవ, నిరంతర పర్యవేక్షణ కారణంగా అఖండ గోదావరి ప్రాజెక్ట్ రూపం సంతరించుకుని, ఉభయ గోదావరి జిల్లాల పర్యాటక రంగానికి ఒక మైలురాయిగా నిలవనుంది. భారతీయ గ్రాండ్ క్యాన్యన్‌గా ఖ్యాతిగాంచిన కడప జిల్లాలోని చారిత్రక గండికోటను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే బృహత్తర లక్ష్యంతో మంత్రి కందుల దుర్గేష్ అడుగులు వేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ శాస్కి పథకం కింద రూ. 77.91 కోట్లు వెచ్చించి పర్యాటకులు ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు వీలుగా 3 అద్భుతమైన వ్యూపాయింట్లు, హెరిటేజ్ వాక్, బోటింగ్ పాయింట్, అప్పర్ ట్రైల్, పర్యాటకుల కోసం ప్రత్యేక బోటింగ్ పాయింట్‌ను అందుబాటులోకి తేవడంతో పాటు, రాకపోకలకు ఇబ్బంది లేకుండా 3 విశాలమైన పార్కింగ్ ప్రాంగణాలు, పటిష్టమైన సీసీ, బీటీ రోడ్లను నిర్మించారు.

**ఆంధ్రాగోవాగా సూర్యలంక బీచ్**

బాపట్ల జిల్లాలోని ప్రసిద్ధ సూర్యలంక బీచ్‌ను రాష్ట్రంలోనే అత్యంత ఆకర్షణీయమైన సముద్ర తీరంగా తీర్చిదిద్దేందుకు మంత్రి దుర్గేష్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం సరికొత్త హంగులు అద్దింది. కేంద్ర ప్రభుత్వ స్వదేశీ దర్శన్ 2.0 పథకం కింద కేటాయించిన రూ.97.52 కోట్ల భారీ నిధులతో సూర్యలంక బీచ్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ఇప్పటికే ఆకట్టుకునే బీచ్ ముఖద్వారం , కొనుగోలుదారుల కోసం ప్రత్యేక షాపింగ్ స్ట్రీట్, సుందరమైన యాంపీ థియేటర్ పనులు పూర్తయ్యాయి. సముద్ర తీరంలో సాహస పర్యాటకానికి ఊతమిస్తూ.. ప్రైవేట్ నిర్వాహకుల భాగస్వామ్యంతో హార్స్ రైడింగ్, బోటింగ్, స్కూబా డైవింగ్ వంటి క్రీడలను అందుబాటులోకి తెచ్చారు. మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్ళి ఈ సాహస క్రీడలను ప్రారంభించడమే కాకుండా, పనుల నాణ్యతను పరిశీలించారు. మంత్రి ప్రత్యేక చొరవతో సూర్యలంక బీచ్ ఇప్పుడు పర్యాటకులను కనువిందు చేస్తూ, "ఆంధ్రా గోవా"గా ప్రాచుర్యం పొందుతోంది.

**ఆధ్యాత్మిక క్షేత్రాలకు మహర్దశ..**

రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల రూపురేఖలను పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పూర్తిగా మారుస్తున్నారు. భక్తులకు మెరుగైన వసతులు, అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తున్నారు. సింహాచలం క్షేత్రంలో రూ.54.04 కోట్లతో అప్ హిల్, డౌన్ హిల్ ప్రాంతాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అన్నవరం దేవస్థానంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రసాద్ స్కీమ్ కింద రూ. 25.32 కోట్లతో నూతన అన్నదానం భవనం, విశాలమైన క్యూ కాంప్లెక్స్, వాష్ రూమ్స్, బట్టలు మార్చుకునే గదులు, రిటైనింగ్ వాల్ మరియు భక్తుల సౌకర్యార్థం ఇవి వెహికల్స్ ఛార్జింగ్ స్టేషన్, ఈ వెహికిల్స్ ఏర్పాటు చేస్తున్నారు. అహోబిలం క్షేత్రాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మారుస్తున్నారు.

**లంబసింగి,బొర్రా గుహలకు సరికొత్త శోభ**

ఆంధ్రా కశ్మీర్‌గా పేరొందిన లంబసింగిలో పర్యాటకులను ఆకట్టుకునేలా ఒక్కోటి 300 చ.అడుగుల విస్తీర్ణంలో 15 జియోడెసిక్ గ్లాంపింగ్ కాటేజీలు (డోమ్ తరహా టెంట్లు), లంబసింగి మంచు అందాలను సరికొత్తగా ఆస్వాదించేందుకు పర్యాటకుల కోసం పర్యావరణ హితమైన లగ్జరీ వసతులను అందుబాటులోకి తెచ్చారు బొర్రా గుహల అభివృద్ధికి రూ. 29.87 కోట్లు మంజూరు కాగా .. పర్యాటకులకు విభిన్న అనుభూతిని అందించేందుకు, గుహల శతాబ్దాల నాటి చరిత్రను కళ్ళకు కట్టేలా 3డీ ప్రొజెక్షన్ మ్యాపింగ్, పర్యాటకులకు సరికొత్త దృశ్యానుభూతిని అందించేలా రంగులు మారే లేజర్ లైటింగ్ ఏర్పాటు చేశారు.

# అట్టుడికిన ఢిల్లీ

>> గంటల నుంచే నిర్బంధంలో ఉన్నానని సీజేపీ న్యాయ విభాగ ఇన్చార్జి రత్నా సింగ్ ఆరోపించారు. ముందు రాత్రి నుంచే పోలీసులు తమ బృందం కదలికలను గమనిస్తున్నారన్నారు. అక్రమ నిర్బంధాలపై ఎఫ్ఐఆర్లు నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసినట్లు తెలిపారు. నిర్బంధం అనంతరం విడుదల చేసిన ముందుగా రికార్డు చేసిన వీడియో సందేశంలో, జంతర్ మంతర్ వద్ద నిరసనకు సిజెపి ఇన్చార్జి అజింక్య షిండే నాయకత్వం వహిస్తారని దీప్కే తెలిపారు. నాయకులు ఉన్నా లేకపోయినా దేశవ్యాప్తంగా నిరసన కొనసాగుతుందని పార్టీ ప్రకటించింది. సిజెపి నిరసనలో పాల్గొనేందుకు ప్రయత్నించిన ఇండియా కూటమి నేతలు పలువురిని రాజధానిలోని వేర్వేరు ప్రాంతాల్లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిలో మాజీ ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్, మమతా బెనర్జీ, పినరయి విజయన్, మాణిక్ సర్కార్ ఉన్నారు. సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.బేబీ, వామపక్ష నేత బృందా కారత్, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, కార్యకర్త యోగేంద్ర యాదవ్, న్యాయవాది ప్రశాంత్ భూషణ్, ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఐసా) అధ్యక్షురాలు నేహాను కూడా నిర్బంధించారు. ఢిల్లీ పోలీసుల నిర్బంధాలపై కాంగ్రెస్‌అధ్యక్షుడు ఖర్గే మోడీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

**దేశవ్యాప్తంగా 10వేలు దాటిన నిర్బంధాలు....**

ఢిల్లీ అంతటా శనివారం 7వేల మందికి పైగా నిరసనకారులను నిర్బంధించినట్లు, వారిలో న్యూఢిల్లీ జంతర్‌మంతర్ ప్రాంతంలోనే 2వేలమందికి పైగా ఉన్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. దేశవ్యాప్తంగా నిర్బంధితుల సంఖ్య 10వేలు దాటినట్లు నివేదికలు పేర్కొన్నాయి. ముంబైలోని క్రాంతి మైదాన్ వద్ద కూడా నిరసనలకు ప్రయత్నించిన వారిని పోలీసులు నిర్బంధించారు. ఈనెల 2న ఛత్రపతి శివాజీ మహారాజ్ పార్క్ వద్ద జరిగిన గత నిరసనలో వేలాది మంది పాల్గొన్నారు. తమిళనాడులో శనివారం ప్రధాన ఎన్నికల కమిషనర్ వ్యతిరేకంగా జరిగిన నిరసనలపై చర్యలు ప్రధానంగా చెన్నైలో కేంద్రీకృతమయ్యాయి; పలు ప్రాంతాల్లో 100 మందికి పైగా నిరసనకారులను నిర్బంధించారు. సిజెపి నిరసనకు ముందు ఢిల్లీలో 30వేల మందికి పైగా పోలీసులు, పారా మిలటరీ సిబ్బందిని మోహరించడంతో నగరం ఖాకీమయమైంది. రవాణా కేంద్రాలు, నగరంలోని పలు ప్రాంతాలపై ఆంక్షలు ఉండటంతో అధికారిక ప్రకటనలను పరిశీలించి ప్రయాణాలు ప్రణాళిక చేసుకోవాలని ప్రయాణికులకు సూచించారు.

**నిరసన అంతా ఫ్లాప్ షో : బిజెపి**

ప్రతిపక్షాలపై విరుచుకుపడిన బిజెపి, నగరాన్ని బందీ చేయాలనుకున్న నిరసన విఫలమైందని, అది ఫ్లాప్ షోగా మారిందనిపేర్కొంది. విదేశీశక్తులతోకలిసి రాహుల్ గాంధీ అరాచకాన్ని ప్రోత్సహిస్తున్నారని ఆరోపిస్తూ, చారిత్రక వ్యక్తి మీర్ జాఫర్తో పోల్చింది. జంతర్ మంతర్‌కు వెళ్లిన వందలాది మంది యువత, పలువురు రాజకీయ నాయకులను ఢిల్లీ పోలీసులు నిర్బంధించడంతో ఇది గుంపు పాలనపై ప్రజాస్వామ్యం సాధించిన విజయమని బిజెపి నేత సంబిత్ పాత్ర అన్నారు. విదేశీ శక్తుల మద్దతుతో రాహుల్ గాంధీ, కేజ్రీవాల్, సిజెపి దేశాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తున్నారని బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఆరోపించారు.

# నేటి నుంచి విజయవాడ ఉత్సవ్

**విజయివాడ,అక్టోబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** బెజవాడలో వరుసగా రెండవ ఏడాది విజయవాడ ఉత్సవాలు ఆదివారం నుంచి వేడుకగా ప్రారంభమవుతున్నాయి. ఇప్పటికే కర్టన్ రైజర్‌తో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. తమిళనాడు,మధ్యప్రదేశ్,యుపి ముఖ్య మంత్రులు, సంప్రదాయక కళా సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తారు. విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా నగర ప్రజలను మరింత ఉత్సాహపరిచేందుకు నిర్వాహకులు వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సమాజంలోని అన్ని వర్గాల వారిని ఇందులో భాగస్వాములను చేసేలా ఏకంగా 7 కేటగిరీల్లో 43 రకాల నైపుణ్య పోటీలను నిర్వహిస్తున్నారు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ఎవరైనా తమలోని ప్రతిభను చాటుకునేలా ఈ పోటీలకు రూపకల్పన చేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం ఈ ఉత్సవాలకు వేదికైంది. జిజ్ఞాస ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ వేదికను ఏర్పాటు చేశారు. సొసైటీ ఫర్ వైబ్రంట్ విజయవాడ, కేశినేని ఫౌండేషన్ సంస్థలు సంయుక్తంగా ఈ కార్యక్రమాలకు కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ అండ్ అవుట్‌రీచ్ పార్ట్నర్‌గా వ్యవహరిస్తున్నాయి. క్రౌన్ ఆఫ్ విజయవాడ (అక్టోబర్ 911) మిస్, మిస్టర్, టీన్, లిటిల్, జోడీ, మిస్సెస్, గోల్డెన్ లేడీ విజయవాడ తదితర కేటగిరీల్లో అందాల పోటీలు నిర్వహిస్తున్నారు. క్విజ్ (అక్టోబర్ 10, 12) ఇద్దరు లేదా ముగ్గురు సభ్యులు ఒక జట్టుగా ఏర్పడి, ఈ క్విజ్ పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించారు. ఫ్యామిలీ టాలెంట్ (అక్టోబర్ 11) కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఒకే వేదికపై తమ టాలెంట్‌ను ప్రదర్శించే అద్భుత అవకాశం ఇది. వి.టాలెంట్ (అక్టోబర్ 11, 12) పెయింటింగ్, డ్రాయింగ్, మెటీరియల్ క్రాఫ్ట్, ఫేస్ పెయింటింగ్, హ్యాండ్ రైటింగ్. క్రియేటివ్ స్టోరీ టెల్లింగ్, స్టోరీ రైటింగ్, తెలుగు పద్యాలు, విజయవాడ మీద రీల్స్, ఫొటోగ్రఫీ తదితర నైపుణ్య పోటీలు.

వండర్ ఉమెన్ విజయవాడ ఐడల్ విజయవాడ ఐడల్ పేరుతో వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నారు. ఆరేళ్ల చిన్నారుల నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకు ఏ వయసు వారైనా వీటిలో ఉత్సాహంగా పాల్గొనవచ్చు. పున్నమిఘాట్‌తో పాటు మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ఈ నెల 11 నుంచి 20 వరకు విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తేజస్విని వెల్లడించారు. ఈ సందర్భంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కళాకారులు, ప్రముఖ గాయకులు, భజన్ జామింగ్ బృందాలు, లైవ్ బ్యాండ్స్, మ్యూజికల్ కాన్సెర్ట్స్ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని చెప్పారు. ఇక మన దగ్గరకు వచ్చే అతిథులకు అద్భుతమైన ఆతిథ్యం ఇవ్వాలని ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. మన ప్రాంత ప్రజలు కూడా ఈ మూడు ఉత్సవాలకు తరలి రావాలని పిలుపునిచ్చారు. అనేక రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు మన విజయవాడ వైభవం తెలుసుకుని దేశం మొత్తం చాటి చెప్పాలని అన్నారు. ఈనెల 13వ తేదీన తమిళనాడు సీఎం, 17వ తేదీన మధ్యప్రదేశ్ సీఎం, ఇతర రాష్ట్రాల సీఎంల షెడ్యూల్ త్వరలోనే ఇస్తామని వెల్లడించారు. గతం కంటే విభిన్నంగా ఈసారి కళా ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు.

## వారం - వర్జ్యం

11-10-2026, ఆదివారం,
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయణం,
శరదృతువు, శుక్లపక్షం, చిత్త కార్తె,
తి.పాడ్యమి రా.9.34,
న. చిత్త రా.10.35,
వ.ఉ.6.02 - ఉ.7.41,2)తె.4.30-ఉ.6.11,
దు.సా.4.10 - సా.4.57,
రాహు.సా.4.30- సా.6.00,
శుభ. స. లేదు.

## వార్తాఫలం

**మేషం :** బాకీలను కొంత వరకు తీరుస్తారు. కీడెంచి మేలెంచమన్న విధంగా ఆలోచనలు సాగిస్తారు.రాజకీయ సమీకరణలు చేస్తారు.

**వృషభం :** అనుకున్న చోట అనుకున్న విద్యను అభ్యసించడానికి అవకాశాలు కలిసి వస్తాయి. ఋణాలు తీసుకుంటారు

**మిథునం :** సమయోచితంగా నిర్ణయాలు తీసుకుని లాభపడతారు. భాగస్వామ్య వ్యాపారస్తులకు ప్రతి కూలం.

**కర్కాటకం :** సుదూరప్రాంత ప్రయాణాలలో సాంకేతిక లోపాలు చోటు చేసుకుంటాయి. క్రీడల పట్ల ఆసక్తిని కలిగి ఉంటారు.

**సింహం :** గోప్యంగా వ్యవహరిస్తారు. రహస్య ఋణం చేస్తారు. కీలక వ్యవహారాలలో సొంత నిర్ణయాలకు ప్రాముఖ్యతనిస్తారు.

**కన్య :** రోజువారీ వాయిదాలు చెల్లించడం కష్టతరమౌతుంది. నిష్ణాతుల నుండి సలహాలను తీసుకుంటారు.

**తుల :**సంస్థాపరమైనటువంటి చర్చలను సాగిస్తారు. లీజులు, లైసెన్సులు పొడిగింప చేసుకోవడానికి ప్రయత్నాలను చేస్తారు.

**వృశ్చికం :** మాట మీద నిలబడే వ్యక్తిగా పేరును సంపాదిస్తారు. ఆర్థిక విషయాలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి.

**ధనుస్సు :**దూరప్రాంతాలలోని మీ వారి క్షేమ సమాచారం తెలియ వస్తుంది. డాక్యుమెంట్స్లో అవసరమైన మార్పులను చేస్తారు.

**మకరం :** చిన్న పెట్టుబడులతో అధిక లాభాలు వచ్చే వ్యాపారాలను ప్రారంభించడానికి నిర్ణయించుకుంటారు.

**కుంభం :** దేవాలయ సందర్శనం చేసుకుంటారు. ఆదాయ, వ్యయాలు సరి సమానంగా ఉంటాయి.

**మీనం :** సాహిత్యకళారంగాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు. ఇతరుల ప్రమేయం లేకుండానే కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మూడువేలమందిని విడుదలచేసిన ఢిల్లీపోలీసులు

## సిజెపినేతలు ఇప్పటికీ నిర్బంధంలోనే

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** సిఇసి జ్ఞానేశ్‌కుమార్ రాజీనామాచేయాలన్న డిమాండ్‌పై కాక్రోచ్ జనతాపార్టీ నిర్వహించ తలపెట్టిన నిరసనలో నిర్బంధంలో ఉన్న మూడు వేల మందిని ఢిల్లీపోలీసులు విడుదలచేసారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన ఆరు డిటెన్షన్ సెంటర్లకు తరలించినవీరిని విడుదలచేసినట్లు ప్రకటించారు. అయితే సిజెపి చీఫ్ అభిజీత్‌దీప్కే, అశుతోష్‌రాంకా, సౌరవ్‌దాస్ ధృవ్‌రాఠీలను మాత్రం విడుదల చేయలేదు. మాజీ ముఖ్యమంత్రులు మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్, పినరయి విజయన్, మాణిక్‌సర్కార్ వంటి వారు కూడా పోలీసు నిర్బంధానికి గురయినవారే. నిర్బంధానికి జడిసేదిలేదని, ప్రతిరోజూ నిరసన కొనసాగిస్తామని సిజెపి ప్రకటిస్తే సోమవారం ఇండియా కూటమి, కాంగ్రెస్‌నేతలు కూడా నిరసనకు పిలుపునిచ్చారు. కాగా నిర్బంధంలోకి తీసుకున్నవారిని నగరంలోని వివిధ డిటెన్షన్ కేంద్రాలకు తరలించారు. పారామిలిటరీని బందోబస్తు విధులకు నియమించిన కేంద్ర హోంశాఖ బారికేట్లు, రాకపోకలపై ఆంక్షలు వంటివి కఠినంగా అమలుచేయడం గమనార్హం.

# గ్రామ పంచాయతీలకు మూడు దశల్లో ఎన్నికలు

**విజయవాడ,అక్టోబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పంచాయతీలకు మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక వివరాలు వెల్లడించింది. పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీలకు ఒక దశలోనే నిర్వహించనున్నారు. ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు రెండు దశల్లో నిర్వహించేందుకు పరిశీలిస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఇసి) అనిల్‌చంద్ర పునేఠా తెలిపారు. నోటిఫికేషన్ విడుదల చేసిన సమయం నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది. నోటిఫికేషన్ వెలువడిన 14 రోజుల్లోనే పంచాయితీ ఎన్నికలు జరగనున్నాయి. అదే రోజు ఫలితాలు విడుదల కానున్నాయి. 15 రోజుల్లో పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల ఎన్నికలు జరగనున్నాయి. రెండు రోజుల్లో ఓట్ల లెక్కింపు జరగనుంది. 16 రోజుల్లో ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు.. రెండు రోజుల తర్వాత ఫలితాలు రానున్నాయి. పంచాయతీలకు మాత్రం పార్టీ రహితంగా ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన రోజు నుంచి 14 రోజుల్లో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై ఒంటి గంటకు ముగియనుంది. అదేరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్లు లెక్కించి, ఫలితాలు ప్రకటిస్తారు. పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల ఎన్నికలు నోటిఫికేషన్ నుంచి 15 రోజుల్లో, ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు 16 రోజుల్లో పూర్తి చేయనున్నారు. పోలింగ్ పూర్తయిన రెండు రోజుల తరువాత వీటిలో ఓట్లు లెక్కించనున్నారు.

పంచాయతీ ఎన్నికలు పార్టీ రహితంగా.. మిగిలినవన్నీ పార్టీ పరంగా నిర్వహిస్తారు. నోటిఫికేషన్, ఎన్నికల షెడ్యూల్ ఏది ముందు వెలువడితే.. అదే రోజు నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఎన్నికలకు మొత్తం 1,05,432 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశారు. తెలంగాణ నుంచి 17,650 బాక్సులు తెప్పించారు. ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని ఎస్ఇసి ప్రకటించారు.

# అతిగా ప్రవర్తిస్తున్న విపక్షాలు



>> పేర్కొన్నారు. నకిలి ఓట్లను తొలగించే క్రమంలో రాజకీయపార్టీలు పలు సూచనలు చేయటం కొన్ని నిర్ణయాలను మార్చమని ఎన్నికల కమీషన్‌ను కోరవచ్చని వెంకయ్యానాయుడు సూచించారు. చంద్రబాబు నాయుడు, నరేంద్రమోడీ ప్రజలతో మమేకమవుతూ ఉండటం వల్లే వాళ్లిద్దరూ ఎక్కువరోజులు అధికారంలో ఉన్నారన్నది తన వ్యక్తిగత అభిప్రాయంగా తెలిపారు. ప్రజాజీవితంలో ఉండేవారు ప్రజలతో ఎక్కువగా మమేకం అవుతూ వారి సమస్యలు పరిష్కరిస్తూ, ప్రజలకు దగ్గరా ఉండాలని అటువంటి వారిని ప్రజలు గుర్తుంచుకుంటారని సూచించారు. తద్వారా ప్రజాజీవితంలో ఎక్కువ కాలం కొనసాగుతారని చెప్పారు. రాజకీయనాయకులు కేవలం పత్రికాప్రకటనలు చేయటం వల్ల ప్రయోజనం ఉండదన్నారు. రాజకీయ నాయకులు ఎక్కువమంది ప్రజలతో కలిసి తిరగటం, ప్రజలతో కలిసి భోజనం చేయటం వల్ల ప్రజా సమస్యలు తెలుసుకునే వీలుంటుందని పేర్కొన్నారు. ఇప్పటికే మన దేశఅబివృద్ధి చూసి ప్రాశ్చాత్యదేశాలకు కన్నుకుడుతుందని చెప్పిన వెంకయ్యానాయుడు, అమెరికాలో మనవాళ్లకి ఉద్యోగాలు లభించినా, మన వాళ్ళవల్ల అమెరికా ఎక్కువ లాభపడిందని ఆయన తేల్చిచెప్పారు. మన దేశంలోని అత్యున్నత వ్యవస్థను ఇలా అవమానాలపాలు చేయటం సరికాదని వెంకయ్యానాయుడు హితవు పలికారు.

# అమరావతిలో పలు గ్రామాల విలీనం

>> వాడ అమరావతి రహదారి మధ్యలో పాలవాగు వస్తుంది. మల్కాపురం తరువాత ఈ9 రహదారి వెళుతుంది. అక్కడ వంతెన నిర్మించడమా లేక ప్రత్యామ్నాయ ప్రధాన రహదారికి అనుసంధానం చేయడమా అనేది సమస్యగా ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత గ్రామాల్లో ఉండే రోడ్లను మాస్టర్ ప్లాను ప్రకారం నిర్మిస్తున్న రోడ్లకు కలపనున్నారు. ఎక్కడెక్కడ కలపాలి అనే అంశంపై సమగ్ర ప్లాను కూడా రూపొందించారు. అభిప్రాయ సేకరణ అనంతరం ఖరారు చేయనున్నారు. ఈ మేరకు సిఆర్డిఎ చట్టంలోని సెక్షన్ 39(1) ప్రకారం నోటిఫికేషన్ కూడా ఇచ్చింది. మందడం గ్రామం మధ్యలో నుండి ఈ8 రోడ్డు వెళ్లిన సమయంలో అక్కడి ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్ల మధ్యలో ఆర్టీరియల్ రోడ్డు వేస్తే ఇప్పుడున్న రోడ్ల కనెక్టివిటీ పోతుంది. మధ్యలో నుండి రోడ్డు వెళ్లిన ప్రతి గ్రామంలోనూ అంతర్గత రోడ్ల సమస్య వస్తుంది. కొత్తగా రూపొందించిన ప్లాను ప్రకారం అంతర్గత రోడ్డు ఎదైతే కనెక్టివిటీ పోతుందో దాని నుండి ప్రధాన రోడ్డుకు కలవకుండా నిలిపేయడమా లేక సైకిల్, నడక మార్గం ఇవ్వడమా అనే అంశాలను పొందుపరిచారు. కొన్ని చోట్ల ప్రధాన రహదారికి కలపాలనుకున్న చోట్ల మధ్యలో ప్రైవేటు స్థలాలు ఉన్నాయి. వాటిని ఎలా తీసుకోవాలనే అంశంపైనా ఇప్పుడు ప్రధాన చర్చ జరుగుతోంది. మాస్టర్ ప్లాను రూపొందించిన తరువాత వాటిని కూడా తీసుకోనున్నారు. రాజధానిలోని తుళ్లూరు, తాడేపల్లి, మంగళగిరి మండలాల పరిధిలో ఉన్న 24 రెవెన్యూ గ్రామాలన్నిటినీ మాస్టర్ ప్లానుతో అనుసంధానం చేయనున్నారు.

# రియాద్ ఎయిర్‌పోర్టు సమీపంలో మళ్లీ దాడులు

**రియాద్, అక్టోబరు 10:** సౌదీ అరేబియా రాజధాని రియాద్‌లోని విమానాశ్రయం దగ్గర మరోసారి భారీ శబ్దం వినిపించడంతో కలకలం నెలకొంది. ఈ ఘటన నేపథ్యంలో విమానాశ్రయంలో అప్రమత్తత ప్రకటించి, ప్రయాణికులను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు సమాచారం. కొన్ని విమానాలను ఇతర విమానాశ్రయాలకు దారి మళ్లించినట్లు తెలుస్తోంది. భారీ శబ్దం వినిపించడంతో విమానాశ్రయ అధికారులు, భద్రతా సిబ్బంది అప్రమత్తమైనట్లు సమాచారం. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని వారిని అక్కడి నుంచి తరలించినట్లు నివేదికలు వెల్లడించాయి. విమానాల రాకపోకలపైనా ప్రభావం పడినట్లు తెలుస్తోంది. అయితే భారీ శబ్దం ఎందుకు వినిపించింది దాని వెనుక పేలుడు ఉందా లేక మరేదైనా కారణమా అనే విషయాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఘటనకు సంబంధించి అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడైతేనే అసలు కారణం తెలిసే అవకాశం ఉంది. గత కొద్దిరోజులుగా సౌదీ లక్ష్యంగా హౌతీలు దాడులు చేస్తున్నారు. సౌదీ ఎదురు దాడి చేస్తున్నా.. హౌతీలు మాత్రం దూసుకొస్తున్నారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఇరాన్‌అమెరికా యుద్ధంతో చమురు, గ్యాస్ సంక్షోభం కొనసాగుతుండగా ఇప్పుడు కొత్తగా సౌదీహౌతీల ఘర్షణతో ఏం తలనొప్పి రానుందోనని భయాందోళన చెందుతున్నారు.



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
11-10-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 252 పేజీలు: 16 వెల: 8.00

భక్తుల అరచేతిలో
తిరుమల సకల సమాచారం 5

చంచల్‌గూడ జైలుకు
కారుమూరి తరలింపు

# 8 కేటగిరీల్లో బిసి రిజర్వేషన్లు

| కేటగిరీ | బిసిలకు శాతం |
|---|---|
| పంచాయతి | |
| వార్డు సభ్యులు | - 26.73% |
| సర్పంచ్‌లు | - 27.95% |
| ఎంపిటిసిలు | - 25.55% |
| ఎంపిపిలు | - 24.60% |
| జడ్పీటిసిలు | - 24.60% |
| జడ్పీ చైర్మన్ | - 23.08% |
| అర్బన్ వార్డులు | - 32.78% |
| మునిసిపల్ చైర్మన్లు | - 33.02% |
| మేయర్లు | - 35.29% |

## రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదిక మేరకు ఖరారు

### నవంబర్ 15 నాటికి స్థానిక ఎన్నికలు పూర్తి

### మంత్రిమండలి అత్యవసర సమావేశంలో ఆమోదం



శనివారం అమరావతిలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం దృశ్యం

**అమరావతి, అక్టోబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది.నవంబరు15 నాటికి స్థానిక సంస్థల ఎన్నికలను ముగించాలని ఆలోచన చేస్తుంది. శనివారం ఉదయం సిఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఎపికేబినెట్ స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లపై అత్యంత ప్రాధాన్యత కలిగిన నిర్ణయం తీసుకుంది.8 కేటగిరీల్లో బిసిలకు రిజర్వేషన్లు ఖరారు చేస్తూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదిక ఆధారంగా బిసి రిజర్వేషన్లు ఖరారు చేసింది. పంచాయతీ వార్డు మెంబెర్స్‌లో బిసిలకు 26.73 శాతం, సర్పం చుల్లో బిసిలకు 27.95శాతం, ఎంపిటిసి 25.55 శాతం, ఎంపి పిల్లో బిసిలకు 24.60 శాతం, జడ్పీటిసి 24.60 శాతం, జడ్పీ ఛైర్మన్ 23.08 శాతం, అర్బన్‌వార్డు 32.78 శాతం, మున్సిపల్ ఛైర్మన్‌లలో 33.02 శాతం, మేయర్లలో బిసిలకు 35.29 శాతం మేర మంత్రివర్గం రిజర్వేషన్లు ఖరారు చేసింది.ఆరు వారాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎపి హైకోర్టు తీర్పు వెల్లడించింది. అంతేకాకుండా స్థానిక సంస్థల్లో ప్రభుత్వ ప్రతిపాదిత బిసి రిజర్వేషన్లు అమలును కొట్టి వేస్తూ తీర్పును వెలువరించింది. ఈతీర్పుపై ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. అయితే సుప్రీంకోర్టు హైకోర్టుతీర్పునుసమర్ధించింది. ఈ క్రమంలో అత్యవసరంగా మంత్రి మండలి సమావేశం నిర్వహించింది. సమావేశం బిసి రిజర్వేషన్లపై రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదికపై క్యాబినెట్ సుదీర్ఘంగా చర్చించింది. ఎపిలో 50.42 శాతం బిసిజనాభా ఉన్నట్లు మిశ్రా కమిషన్ నివేదికలో పేర్కొంది. రాష్ట్ర జనాభా 5.27 కోట్లు ఉండగా అందులో బిసిలు 2.65 కోట్లకు పైగా ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. గ్రామీణ ప్రాంతాల్లో 48.84 శాతం, పట్టణ ప్రాంతాల్లో 54.36 శాతం బిసి జనాభా ఉన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ట్రిపుల్ టెస్ట్ తప్పనిసరి అంశంపైన ఆలోచన చేసింది. సమావేశంలో సిఎం చంద్రబాబు బిసిలకు న్యాయంచేస్తుంటే కోర్టులకువెళ్లి అడ్డుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ప్రత్యర్ధిపార్టీ హైకోర్టుకు వెళ్లకపోయి ఉంటే బలహీనవర్గాలకు న్యాయం జరిగేది కదా అని అన్నారు. మొత్తమ్మీద రాజీవ్‌రంజన్ మిశ్రా నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది.

## ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం

### స్థానిక ఎన్నికల్లో కూటమి 100% విజయం సాధించాలి: సిఎం చంద్రబాబు



**అమరావతి.అక్టోబరు 10.ప్రభాతవార్త ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు అత్యంత ప్రాధాన్యతను కల్పిస్తామని, వారికిచ్చినమాట నిలబెట్టుకుని తగిన న్యాయం చేస్తామని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. లోకల్ బాడీస్ పూర్తి స్ధాయిలో కూటమి పక్షాలు విజయం సాధించాలన్నారు. పంచాయతీరాజ్, మున్సిపల్ పరిధిలోని అన్ని స్థానిక సంస్థల్లో ఎన్నికలు పకడ్బందిగా నిర్వహించాలన్నారు.నవంబరు 15 నాటికి ఎన్నికలు ముగిసిపోవాలన్నారు,చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఎపి కేబినెట్ సమావేశంలో బిసి రిజర్వేషన్లపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా మంత్రులతో మాట్లాడారు.స్థానిక ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పట్టణాల్లో బిసిల జనాభా శాతం బాగా పెరిగిందని.. ఎన్టీఆర్ సమయంలో బిసిలకు 24 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని గుర్తుచేశారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో 34 శాతం బిసిలకు ఇచ్చారని.. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు బిసి రిజర్వేషన్లపై సరైన నిర్ణయాలు తీసుకోలేకపోయాయని విమర్శించారు.ఎన్నికలకు కూటమి సిద్ధంగా ఉందన్న సిఎం.. నవంబర్ 15వ తేదీనాటికి స్థానిక ఎన్నికలు పూర్తి చేసి రెగ్యులర్ పరిపాలనలోకి వెళ్లాలని మంత్రులకు సూచించారు. >>2



రాష్ట్ర ఎన్నికల కమిషనర్
అనిల్‌చంద్ర పునేఠా

## గ్రామ పంచాయతీలకు మూడు దశల్లో ఎన్నికలు

### నగరపాలక సంస్థలు, నగర పంచాయతీలకు ఒకే దశ 2

### ఎంపిటిసి, జడ్పీటిసిలకు రెండు దశలు

### రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయం

బిజెపి కార్యకర్తే సిఇసి: షర్మిల ఆరోపణ 5లో

## అవసరమైతే పార్టీ పరంగా 34% పైగా అవకాశం

### బిసిలకు సామాజిక న్యాయమే ప్రభుత్వ లక్ష్యం

### మీడియాతో మంత్రులు అచ్చెన్నాయుడు, పార్థసారథి, వీరాంజనేయ స్వామి, సత్యకుమార్, సవిత, అనిత, సంధ్యారాణి

**అమరావతి, అక్టోబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు (బిసి) సముచిత రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. బిసిలకు రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్లు కల్పించడంతోపాటు, చట్టపరమైన పరిమితులకు లోబడి వారికి రాజకీయంగా మరిన్ని అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. శనివారం రాష్ట్ర >>2



శనివారం మీడియాతో మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత పార్థసారథి, వీరాంజనేయస్వామి, సత్యకుమార్, అనిత, సంధ్యారాణి



శనివారం న్యూఢిల్లీలో ఆందోళన జరుపుతున్న సిజెపి కార్యకర్తలు

# అట్టుడికిన ఢిల్లీ

● ఎక్కడికక్కడ నేతల నిర్బంధం ● అభిజిత్‌దీప్కే, మరో ఇద్దరు విమానంలోనే అరెస్టు ● 7 వేల మంది పైగా నిరసనకారులు అదుపులోకి ● మమత, కేజ్రీవాల్ సహా నలుగురు మాజీ సిఎంలను అదుపులోకి తీసుకొన్న పోలీసులు ● ఆందోళన ఆగదన్న సిజెపి చీఫ్

**న్యూఢిల్లీ:** ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్ వద్ద భారీ నిరసనకు పిలుపునివ్వగా, శనివారం ఢిల్లీ మొత్తం భద్రతావలయంలో మునిగిపోయింది. అనూహ్యమైన భద్రతా ఆంక్షలు, 7వేల మందికి పైగా నిరసనకారుల నిర్బంధంతో ఆందోళనను కట్టడిచేసేందుకు ఢిల్లీపోలీస్ యంత్రాంగం ఉక్కుపాదం మోపినా నిరసనకారులు నిర్బంధంలోనే ఆందోళనను కొనసాగించారు. ఉదయంనుంచే నాయకులను నిర్బంధంలోకి తీసుకున్నారు. ఢిల్లీమాజీ సీఎం కేజ్రీవాల్ ఇతర ఆప్‌నేతలు ఎంపి సంజయ్‌సింగ్ ఇతర నాయకులను బలవంతంగా వ్యాన్‌లలోకి ఎక్కించారు. అలాగే ధర్నాలో పాల్గొనేందుకు వస్తున్నబెంగాల్ మాజీ సిఎం మమతా బెనర్జీ ఇతర పార్టీనేతలు ఎంపిలను కూడా పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. నిరసనల ప్రాంతం జంతర్ మంతర్ రోజంతా నిర్మానుష్యంగా కనిపించింది. నిరసనకారులు అక్కడికి చేరకుండా ల్యూటెన్స్ ఢిల్లీలో 30వేల మందికి పైగా భద్రతా సిబ్బందిని మోహరించడంతో పాటు వరుసగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. ముంబై నుంచి వచ్చిన విమానం దేశ రాజధానిలో దిగిన వెంటనే కాక్రోచ్ జనతా పార్టీ నేతలు అభిజీత్ దీప్కే, సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాలను ఢిల్లీ పోలీసులు విమానంలోనే అదుపులోకి తీసుకున్నారు. తాను ఉదయం 9 >>2

## అమరావతిలో పలు గ్రామాల విలీనం

### ఉండవల్లి, పెనుమాక, నవులూరు, నిడమర్రు మినహాయింపు



**అమరావతి,అక్టోబరు 10,ప్రభాతవార్తప్రతినిధి**.రాజధాని అమరావతి పరిధిలోకి మాస్టర్ ప్లానుతో గ్రామాలను విలీనంచేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఉండవల్లి, పెనుమాక, నవులూరు, నిడమర్రు మినహాయింపు. రాజధానిఅమరావతి పరిధిలోని ఆర్1 జోన్ కింద ఉన్న గ్రామాలను మాస్టర్ ప్లానుకు అనుసంధానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పుడున్న 24 రెవెన్యూ గ్రామాల్లోని రోడ్లనుకూడా ప్లానులోఉన్న రోడ్లతో కలపనున్నారు. ఉండవల్లి, పెనుమాక, నవులూరు, నిడమర్రు రెవెన్యూ గ్రామాలు ఇప్పటికే మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నందున రోడ్ల అనుసంధాన ప్లాను నుండి వాటిని మినహాయించారు. ఇంటిగ్రేషన్ ప్లానులో చేర్చారు. మాస్టర్‌ప్లాను తయారుచేసే సమయంలో మేజర్ ఆర్టీరియల్, ఆర్టీరియల్, సబ్ ఆర్టీరియల్ రోడ్లకు నిర్దేశించిన ప్రాంతంలోనే ప్రవేశం ఉండేలా ప్లాను రూపొందించారు. ఈసమయంలో గ్రామాల నుండి వెళ్లే కనెక్టివిటీని పరిగణనలోకి తీసుకోలేదు. ఆర్1 జోన్‌గా పరిగణించి ప్లాను నుండి మినహాయించారు. మాస్టర్ ప్లాను రోడ్లను నిర్మిస్తున్న సమయంలో వెంకటపాలెంతోపాటు మరికొన్ని గ్రామాల్లో కనెక్టివిటీ సమస్య ఏర్పడింది. అలాగే వెలగపూడిలో ఇప్పుడున్న విజయ >>2

# ప్రకృతి సేద్యంలో ఎపి టాప్

## 25 లక్షల మంది రైతులను భాగస్వాములను చేస్తాం

### రసాయన ఎరువుల వాడకం తగ్గించినందుకు కేంద్రం నుంచి రూ. 218 కోట్ల ప్రోత్సాహకాలు: సిఎం చంద్రబాబు

**విజయవాడ.అక్టోబరు 10.ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతం చేయడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.రాష్ట్రంలో 25 లక్షలమంది రైతులను ప్రకృతి సేద్యం వైపు ప్రోత్సహించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రకృతి సేద్యం, ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన (పీఎండీఎస్)పై ఆయన శనివారం టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు, రైతులు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 2016లో కేవలం 40 వేల మంది రైతులతో ప్రారంభమైన ఈ ప్రస్థానం నేడు 17.73 లక్షల మందికి చేరిందన్నారు. కొందరు గతంలో ఇది విజయవంతం కాదని దుష్ప్రచారం చేసినా, రైతులు అద్భుతమైన ఫలితాలు సాధించారని కొనియాడారు. రసాయన ఎరువులతో భూసారం క్షీణించి, సాగు ఖర్చులు పెరిగి రైతులకు భారం అవుతోందన్నారు. కానీ ప్రకృతి సేద్యం ద్వారా పెట్టుబడి వ్యయం తగ్గి ఆదాయం గణనీయంగా పెరుగుతోందని వివరించారు.

"రసాయన ఎరువులతో పోలిస్తే ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు సగటున 47 శాతం మేర ఆదాయం పెరిగింది. తీవ్రమైన కరవు పరిస్థితులను సైతం తట్టుకుని ఈ విధానంలో మంచి దిగుబడులు వస్తున్నాయి" అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో ప్రకృతి సాగు విధానాలను అధ్యయనం చేసేందుకు ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి ప్రతినిధులు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రకృతి సేద్యంలో గుజరాత్ కంటే ఎపి ముందంజలో ఉందని ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా ప్రశంసించారని గుర్తు చేశారు. గత యేడాదితో పోలిస్తే రాష్ట్రంలో రసాయన ఎరువుల వినియోగం 2.28 శాతం తగ్గిందని, దీనికిగాను కేంద్రం నుంచి రావాల్సిన రూ.218 కోట్ల ప్రోత్సాహకాల కోసం ఇప్పటికే లేఖ రాశామని చంద్రబాబు వెల్లడించారు. ఎల్ నినో ప్రభావాన్ని తగ్గించేందుకు అనంతపురం జిల్లాలో 10లక్షల పంటకుంటలు, చెక్ డ్యామ్‌లు తవ్వించామని, నదుల అనుసంధానంతో వర్షాభావ పరిస్థితులను కూడా అధిగమించవచ్చని అన్నారు. కషాయం, జీవామృతం తయారీకి అవసరమైన దేశీయ ఆవులకోసం మరిన్ని గోకులాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

నేటి నుంచి విజయవాడ ఉత్సవ్ 2లో
13న తమిళనాడు సిఎం,
17న మధ్యప్రదేశ్ సిఎం రాక



జగన్ అక్రమాస్తుల కేసులో ఇడి షాక్ 5లో
రోజువారీ విచారణకు
ఆదేశాలివ్వాలంటూ పిటిషన్

# పర్యాటకానికి కొత్త రూపు

● రూ. 428 కోట్లతో టూరిజం అభివృద్ధి ● గండికోటకు గ్రాండ్ లుక్.. ఆంధ్రా గోవాగా సూర్యలంక బీచ్ ● లంబసింగి, బొర్రా గుహలకు కొత్త శోభ

**అమరావతి.,అక్టోబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకృతి సౌందర్యానికి, ఆధ్యాత్మిక వైభవానికి, చారిత్రక ప్రాశస్త్యానికి నిలయం. అయితే, గత కొన్నేళ్లుగా సరైన మౌలిక వసతులు లేక వెనుకబడిన, కుదేలైన పర్యాటక రంగానికి కూటమి ప్రభుత్వంలో నూతనోత్తేజం వచ్చింది. సిఎం నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ల సమర్థవంతమైన నాయకత్వంలో కేంద్ర సహకారంతో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తనదైన శైలి కార్యాచరణతో రాష్ట్ర పర్యాటక రంగాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నారు. కేవలం రెండేళ్ల వ్యవధిలోనే కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 428 కోట్ల నిధులను రప్పించి 8 భారీ పర్యాటక ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తూ రాష్ట్రంలో పర్యాటక విప్లవానికి శ్రీకారం చుట్టారు. మంత్రి దుర్గేష్ ప్రత్యేక కృషితో పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా సాధించడం, నూతన పర్యాటక పాలసీతో ఇన్వెస్టర్లకు రాయితీలు కల్పించి రూ.20,000 కోట్ల పెట్టుబడులు సాధించడంతద్వారా పర్యాటక రంగ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ జాతీయ స్థాయిలో 16వ స్థానంనుండి 13వ స్థానానికి మెరుగుపడింది. ఇవేగాక సీ ప్లేన్ సేవలు, క్యారవాన్ , క్రూయిజ్ టూరిజం,హోమ్‌స్టేలు, టెంట్‌సిటీలు, హౌస్‌బోట్స్, రాష్ట్రంలోని 100+ పర్యాటక ప్రాంతాలలో 130 కంటే ఎక్కువ భాషలలో సమాచారం అందించే ఉచిత క్యూఆర్ కోడ్ డిజిటల్ >>2



## అతిగా ప్రవర్తిస్తున్న విపక్షాలు

● 'సర్'పై ఆరోపణలు అపోవాలే.. ● సిఇసిని రాజకీయాలతో ముడిపెట్టొద్దు: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**గన్నవరం(కృష్ణా), అక్టోబరు 10, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా జరుగుతున్న సర్ ప్రక్రియపై ప్రతిపక్షాలు అతిగా ప్రవర్తిస్తున్నట్లు తనకు అనిపిస్తుందని మాజీ ఉపరాష్ట్రపతి యం.వెంకయ్యనాయుడు వాఖ్యానించారు. శనివారం కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని స్వర్ణభారత్ ట్రస్ట్ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగబద్ధ పదవిలోఉన్న సిఇసిని విమర్శించటం, రాజకీయాలతోముడిపెట్టడం, వ్యక్తిగత విమర్శలు చేయటం తగదన్నారు. నిరాధార ఆరోపణలతో సిఇసిని, ప్రధాని మోడీని రాజీనామా చేయమనటం సరికాదన్నారు. ఓట్లు మూకుమ్మడిగా తొలగించారనేది అపోహగా పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలిస్తే సవ్యంగా ఉన్నట్లు, ఓటమి చెందితే ఎన్నికల కమీషన్ తప్పు, ఇవియంలను నిందించటం తగదని ప్రతిపక్షపార్టీలకు చురకలు వేసారు. సర్ ప్రక్రియను సరళతరం చేయాలని కోరటంలో తప్పులేదని, నిందలు వేయటం తగదని ప్రతిపక్షాలకు హితవు పలికారు. కేరళంలోనూ, కర్నాటకలో కాంగ్రెస్ విజయం సాధించగా, తమిళనాడులో కొత్తపార్టీకి ప్రజలు పట్టం కట్టారని, ఇవియంలు మేనేజ్ చేయగలిగితే ఈరాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించే అవకాశం ఉందికదా అని సూటిగా ప్రశ్నించారు. ఓటరు జాబితా సవరణల సమయంలో గతంలో రాజకీయపార్టీల నాయకులు, కార్యకర్తలు వాటిని పరిశీలించి చేర్పులు, మార్పులపై అధికారులతో సంప్రదింపులు చేసేవారని ఇప్పుడు అదంతా అధికారులపై వదిలివేస్తున్నారని >>2

11-10Pg8exHMNWJQE.qxd:11-10Pg8exHMNWJQE.qxd 1/1/02 7:53 AM Page 1



# భారీ భూకంపంతో వణికిన పనామా

## 7.7 తీవ్రతతో ప్రకంపనలు
## కూలిన భవనాలు, రహదారులు మూసివేత
## సునామీ హెచ్చరిక జారీ చేసి ఉపసంహరణ





**పనామాసిటీ, అక్టోబరు 10:** మధ్య అమెరికా దేశమైన పనామాలో శుక్రవారం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 7.7 తీవ్రత నమోదైంది. భూకంప ధాటికి దేశంలోని పలు ప్రాంతాల్లో భవనాలు, రహదారులు కూలిపోయాయి. తక్షణమే ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం అందలేదు.దేశవ్యాప్తంగా సుమారు 45 లక్షల మంది ప్రజలు ఈ భూకంప ప్రకంపనలను చవిచూసినట్లు జాతీయ పౌరరక్షణ వ్యవస్థ వెల్లడించింది. దాదాపు ఒక నిమిషంపాటు భూమి కంపించినట్లు తెలిపింది. భూకంప కేంద్రానికి సుమారు 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న పనామా నగరంలో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి, ఆకాశహర్మ్యాల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంపం తర్వాత వచ్చిన ప్రకంపనల నేపథ్యంలో తాను నివసిస్తున్న 15 అంతస్తుల భవనం నుంచి రెండోసారి బయటకు వచ్చినట్లు 46 ఏళ్ల సాలమన్ ఆండియన్ తెలిపారు."భూమి చాలా బలంగా, ఎక్కువసేపు కంపించడంతో భయమేసింది. బీరువాలు, మంచం, వంటగదిలోని వస్తువులు సైతం ఊగిపోయాయి అని ఆయన ఏఎఫ్‌పీ వార్తా సంస్థకు వివరించారు. 20 అంతస్తులకు పైగా ఉన్న ఓ భవనం పైకప్పుపై ఉన్న స్విమ్మింగ్ పూల్ నుంచి నీరు కిందకు పారుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వ్యాపించాయి. పనామా కాలువపై ఉన్న ఓ వంతెన వాహనాలు వెళ్తుండగానే తీవ్రంగా కంపించినప్పటికీ కూలిపోకుండా నిలిచినట్లు మరో వీడియోలో కనిపించింది."పలు ప్రాంతాల్లో తీవ్ర నష్టరమనం ఒక భారీ విపత్తును ఎదుర్కొంటున్నాం. కొన్ని రహదారులు పూర్తిగా కూలిపోయాయి" అని పనామా అధ్యక్షుడు జోస్ రౌల్ ములినో తెలిపారు.దేశంలోని మధ్య ప్రాంతమైన కోక్లే ప్రావిన్స్‌లోని పెనోనోమే నగరంలో భూకంప తీవ్రత ఎక్కువగా కనిపించింది. ఇంతకుముందెన్నడూ ఇలాంటి పరిస్థితిని చూడలేదు. భయంకరంగా ఉంది. నా కుమార్తె పాఠశాలలో చిక్కుకుపోయిందని అక్కడి ఓ దుకాణంలో క్యాషియర్‌గా పనిచేస్తున్న 38 ఏళ్ల జువానా అల్వియో ఆవేదన వ్యక్తం చేశారు.అమెరికా భూగర్భ సర్వే సంస్థ ప్రకారం, గ్రీన్‌విచ్ కాలమానం ప్రకారం శుక్రవారం 17:56 గంటలకు భూకంపం సంభవించింది. మధ్య ప్రాంతంలోని హెరేరా ప్రావిన్స్‌లో పిటాలోజా అర్రిబా పట్టణానికి 10 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. తొలుత తీవ్రత 8.0గా అంచనా వేసిన యూఎస్‌జీఎస్ అనంతరం దాన్ని 7.7గా సవరించింది. తూర్పు పసిఫిక్ సముద్ర ప్రాంతానికి సునామీ హెచ్చరిక జారీ చేసినప్పటికీ, తర్వాత దాన్ని ఉపసంహరించారు. పసిఫిక్, అట్లాంటిక్ మహాసముద్రాలను కలిపే పనామా కాలువలో నౌకల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగలేదని, కార్యకలాపాలు సాధారణంగానే కొనసాగుతున్నాయని కాలువ అధికారులు వెల్లడించారు. విపత్తు సహాయక చర్యలను సమన్వయం చేసేందుకు అధ్యక్షుడు ములినో పెనోనోమేకు వెళ్లారు. హెరేరా, కోక్లే, ఆగ్నేయ ప్రాంతంలోని లాస్ శాంటోస్ ప్రావిన్సులు అత్యధికంగా ప్రభావితమైనట్లు ఆరోగ్యశాఖ మంత్రి ఫెర్నాండో బోయిడ్ తెలిపారు.లాస్ శాంటోస్‌లోని టోనోసీ పట్టణానికి భూకంపం కారణంగా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయని ఆయన చెప్పారు. భూమార్గంలో అక్కడికి చేరుకోవడం అసాధ్యం. విమాన మార్గంలో ఎలా చేరుకోవాలో ప్రయత్నిస్తున్నామని వివరించారు.ప్రాంతీయంగా కీలకమైన పనామా నగర అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. ముందు జాగ్రత్త చర్యగా పలు విమానాలను ఇతర విమానాశ్రయాలకు మళ్లించినట్లు పౌర విమానయాన సంస్థ తెలిపింది. కొలంబియా, ఈక్వెడార్, గ్వాటెమాలా దేశాధినేతలు పనామాకు సంఘీభావం ప్రకటించడంతో పాటు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. పనామాలో సాధారణంగా భూకంపాలు అరుదుగా సంభవిస్తుంటాయి. కోస్టారికా సరిహద్దులోని పశ్చిమ చిరికీ ప్రావిన్స్‌లో ఎక్కువగా భూకంపాలు నమోదవుతుంటాయి.మాజీ అధ్యక్షుడు రికార్డో మార్టినెల్లి వెరాగ్వాస్ ప్రావిన్స్‌లోని సోనా పట్టణంలో తన ఇల్లు కూలిపోయిన దృశ్యాలను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. పెనోనోమేలోని ఓ చర్చి, హోటల్ కూడా తీవ్రంగా దెబ్బతిన్నట్లు స్థానిక మీడియా ప్రచురించిన చిత్రాలు వెల్లడించాయి. స్థానిక సీస్మాలజీ కేంద్రం 80కి పైగా అనంతర ప్రకంపనలను నమోదు చేసింది. వీటిలో ఒకటి 6.0కుపైగా తీవ్రతతో నమోదైంది. ప్రజలు ప్రశాంతంగా ఉండాలని అధ్యక్షుడు ములినో ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేశారు. జరిగిన ఘటనను ఉపయోగించుకుని ప్రజల్లో భయాందోళనలు, గందరగోళం సృష్టించకూడదని పేర్కొన్నారు. నష్టంపై నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా పాఠశాలల్లో తరగతులను నిలిపివేస్తున్నట్లు విద్యాశాఖ ప్రకటించింది.

# 8 యుద్ధాలను ఆపాను..
# 8 నోబెల్ ప్రైజులివ్వాలి
## నాకు 'శాంతి' ఇవ్వకుండా నోబెల్ కమిటీ తప్పు చేసింది..
## నవీ పిళ్లై పేరే వినలేదు: ట్రంప్ అసహనం



**వాషింగ్టన్, అక్టోబరు 10:** ఈ యేడాది కూడా తనకు నోబెల్ శాంతి బహుమతి రాకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సిరాక్యూస్‌లో జరిగిన ఒక బహిరంగ సభలో మాట్లాడిన ఆయన.. నోబెల్ కమిటీపై, నార్వేని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. తాను ఇప్పటివరకు ఎనిమిది యుద్ధాలు ఆపానని, పరిష్కరించిన ప్రతి యుద్ధానికి ఒక నోబెల్ బహుమతి చొప్పున తనకు మొత్తం ఎనిమిదిసార్లు నోబెల్ పురస్కారం రావాల్సిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ యేడాది నోబెల్ శాంతి బహుమతి దక్షిణాఫ్రికాకు చెందిన ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల మాజీ కమిషనర్ నవీపిళ్లైకి దక్కిన నేపథ్యంలో ట్రంప్‌లో అసహనం పెరిగిపోయింది. అమెరికా అధ్యక్షుడినైన తానూ నోబెల్ శాంతి బహుమతి పొందాల్సింది కానీ ఇవ్వలేదని, ఇది నార్వేకు శాశ్వత మచ్చ అని విమర్శించారు. నోబెల్ ఎవరికి ఇవ్వాలనే విషయంలో నిర్ణయం తీసుకునే వ్యక్తులు అవమానకరమైన పని చేశారని ట్రంప్ మండిపడ్డారు. నోబెల్ కమిటీని 'రాడికల్ ఐడియాజిస్టులు, ప్రజాస్వామ్య వ్యతిరేకులు'గా ఆయన అభివర్ణించారు. పురస్కార గ్రహీత నవీ పిళ్లైని ఉద్దేశిస్తూ ఆమె పేరు తాను ఎప్పుడూ వినలేదని, యుఎన్‌లో పనిచేసే ఒక లిబరల్ వ్యక్తికి బహుమతి ఇచ్చారని విమర్శించారు. ఆమె మాట ఎవరూ వినరని అంటూనే, అయినా అభినందనలు తెలియజేస్తున్నానని వ్యంగ్యంగా అన్నారు. తాను అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఎనిమిది యుద్ధాలను ఆపానని ట్రంప్ చెప్పుకొచ్చారు. భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధం జరగకుండా నివారించి సుమారు 5కోట్లమంది ప్రాణాలను కాపాడానని వ్యాఖ్యానించారు. అలాగే ఇరాన్ అణుబాంబు సంపాదించకుండా అడ్డుకున్నానని, తద్వారా పశ్చిమాసియా, యూరప్, అమెరికాను పెను ప్రమాదం తప్పించానని ట్రంప్ అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఇరాన్, రష్యా-ఉక్రెయిన్ యుద్ధాలను కూడా త్వరలోనే ముగించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. గతంలో నలుగురు అమెరికా అధ్యక్షులు థియోడర్‌రూజ్‌వెల్ట్, వుడ్రోవిల్సన్, జిమ్మీ కార్టర్, బరాక్ ఒబామాలు నోబెల్ శాంతి బహుమతి అందుకున్నారు. ఒబామా అధ్యక్షుడైన తొలి యేడాదిలోనే పురస్కారంపొందడాన్ని ట్రంప్ తరచూ విమర్శిస్తూ ఆయనకు ఏమీ చేయకుండానే బహుమతి ఇచ్చారని వ్యాఖ్యానించడం గమనార్హం.

## ఎనిమిదోసారి ప్రధాని మోదీ బహుమతుల వేలం
### ఎపికి చెందినవే 18వరకూ ఉన్నాయి..



**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** ప్రధాని నరేంద్ర మోదీ వివిధ పర్యటనల సందర్భంగా అందుకున్న బహుమతులు, జ్ఞాపికలను కేంద్ర ప్రభుత్వం ఎనిమిదోసారి వేలానికి ఉంచింది. ఈసారి వేలంలో ఏపీకి చెందిన 18 ప్రత్యేక బహుమతులు కూడా ఉండటం విశేషం. ఈ వేలం ద్వారా సమకూరే నిధులను గంగానది ప్రక్షాళన కోసం చేపట్టిన ప్రతిష్ఠాత్మక నమామి గంగే కార్యక్రమానికి వినియోగించనున్నారు. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ ఈ వేలం ప్రక్రియను నిర్వహిస్తోంది. ప్రధాని మోదీ తన ఏపీ పర్యటనల సమయంలో పలువురు ప్రముఖులు, సంస్థల నుంచి ఎన్నో కానుకలు స్వీకరించారు. వీటిలో ప్రధాని ఫొటోతో రూపొందించిన ప్రత్యేకమైన కలంకారీ వస్త్రం, శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తికేంద్రం అందించిన జ్ఞాపిక, గ్రామీణ జీవనశైలిని ప్రతిబింబించే కళాఖండం, తెలుగు సంస్కృతికి ప్రతీకగా నిలిచే కొండపల్లి ఎద్దులబండి బొమ్మ వంటివి ఉన్నాయి. ఈ బహుమతులను దక్కించుకోవాలనుకునే వారు ఆన్‌లైన్‌లో బిడ్లు దాఖలు చేయవచ్చు. ఇది పీఎం మెమెంటోస్ 8వ విడత వేలం, ప్రజల నుంచి వస్తున్న స్పందన దృష్ట్యా దీని వ్యవధిని అక్టోబరు 31వరకు పొడిగించారు. ఈ వేలంలో దేశవిదేశాల నుంచి అందిన సుమారు 30రకాల జ్ఞాపికలున్నాయి. వీటిలో కొన్నిటికి భారీ ధర పలుకుతోంది. తెలంగాణకు చెందిన కాకతీయ కళాతోరణం వెండి నమూనా ప్రాథమిక ధరను రూ.10 లక్షలుగా నిర్ణయించారు. అలాగే, జగన్నాథ పరివార రథం ప్రతిమ బేస్ ప్రైస్ రూ.21లక్షలు కాగా, కర్ణాటకకు చెందిన శ్రీరాముడి వెండి విగ్రహానికి రూ.13.50 లక్షల ప్రాథమిక ధరఉంది. వీటితో పాటు వివిధ ఆలయాలు, చారిత్రక ప్రదేశాల నమూనాలు, సంప్రదాయ చేతివృత్తుల కళారూపాలు, చిత్రాలు, పెయింటింగ్‌లు,విగ్రహాలు, శాలువాలు వంటి ఎన్నోఅమూల్యమైన వస్తువులు ఈ వేలంలో అందుబాటులో ఉన్నాయి. ఆసక్తి ఉన్న వారు ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ పీఎం మెమెంటోస్ డాట్ జీవోవీ డాట్ ఇన్ ద్వారా తమకు నచ్చిన వస్తువుపై బిడ్‌వేసి దక్కించుకోవచ్చని సాంస్కృతికశాఖ అధికారులు తెలిపారు.

# కేఫ్‌లో రాహుల్, సిఎం విజయ్‌ల సుదీర్ఘ భేటీ



**చెన్నై, అక్టోబరు 10:** తమిళనాడు రాజకీయాల్లో శనివారం ఓ ఆసక్తికరమైన సన్నివేశం ఆవిష్కృతమైంది. క్యాపిచినో, టిరమిసు, కుకీస్ వీటికి రాజకీయ చర్చలు తోడైతే ఆ వాతావరణం ఎలా ఉంటుందో చెన్నై నగరం ప్రత్యక్షంగా వీక్షించింది. లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ మధ్య జరిగిన ఈ భేటీ, ఇరు నేతల మధ్య బలపడుతున్న స్నేహ బంధానికి, రాజకీయ సమన్వయానికి అద్దం పట్టింది. శనివారం ఉదయం చెన్నై శివార్లలోని నీలంకరైలో గల తన నివాసానికి విచ్చేసిన రాహుల్ గాంధీకి సీఎం విజయ్ సాదర స్వాగతం పలికారు. ఇరువురు నేతలు సుమారు గంటపాటు సమావేశమై సమకాలీన రాజకీయ పరిణామాలపై చర్చించారు. కేవలం అధికారిక చర్చలకే పరిమితం కాకుండా, వారి మధ్య నెలకొన్న స్నేహపూర్వక వాతావరణం అందరి దృష్టినీ ఆకర్షించింది. తూర్పు తీర రహదారి వెంట ప్రశాంతంగా ఉండే నీలంకరై ప్రాంతంలో ప్రారంభమైన ఈ భేటీ, అనంతరం సమీపంలోని ఒక కేఫ్‌కు మారింది. అక్కడ ఇద్దరు నేతలు క్యాపిచినో, టిరమిసు, కుకీలు ఆస్వాదిస్తూ సాధారణ రాజకీయ సమావేశాలకు భిన్నమైన వాతావరణంలో గడిపారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో కేఫ్ వద్దకు చేరుకున్నారు. రాహుల్, విజయ్ వారితో సరదాగా ముచ్చటించి సెల్ఫీలు దిగారు. వీటికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. కేఫ్ నుంచి నిష్క్రమించిన అనంతరం రాహుల్ గాంధీ నగరంలోని ఓ హోటల్‌కు చేరుకున్నారు. యువత కోసంఉద్దేశించిన ఛాత్రోన్‌కీ గూంజ్ తాజా ఎడిషన్‌లో పాల్గొనేందుకు ఆయన చెన్నై పర్యటనకు వచ్చారు. ఈ కార్యక్రమానికి తమిళనాడు వ్యాప్తం గాలక్షమందికి పైగావిద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

# ఎన్ని వేలమందినైనా పెట్టుకోండి..
## మేం చుట్టుముడుతూనే ఉంటాం: రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సవాల్ విసిరారు. ప్రభుత్వం ఎంతమంది పోలీసులనైనా మోహరించుకోవచ్చని, నేతలను, యువతను అరెస్టు చేసుకోవచ్చని, కానీ ప్రతిపక్షాల పోరాటం మాత్రం ఆగదని శనివారం స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా వీడియో సందేశాన్ని విడుదల చేశారు. దశాబ్దకాలంగా తాను మోడీ, ఆరెస్సెస్‌లపై పోరాడుతున్నానని, వారి గురించి తనకు పూర్తిగా తెలుసని రాహుల్ అన్నారు. ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో సహా పలువురి పేర్లను ప్రస్తావిస్తూ.. వారి ప్రధాన లక్షణం పిరికితనమని ఆరోపించారు. వారి చుట్టూ ఉచ్చు బిగుస్తోందని, అందుకే వారు భయపడుతున్నారని వ్యాఖ్యానించారు.మోడీ గారూ మీకు నచ్చింది చేసుకోండి. 10 వేలు, 20 వేలు, 50 వేల మంది పోలీసులను పిలవండి. మా నేతలందరినీ, యువతను, మమ్మల్ని అరెస్ట్ చేయండి. కానీ మేం మిమ్మల్ని చుట్టుముడుతున్నాం. వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని రాహుల్ గాంధీ తన వీడియోలో ఘాటుగా హెచ్చరించారు. తమ వద్ద అవసరమైన సమాచారం ఉందని, రాజ్యాంగాన్ని, ప్రజల గొంతుకను కాపాడటమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. గడిచిన 10-15 ఏళ్లలో జరిగిన అన్యాయాలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. దేశ యువత ధైర్యాన్ని చూసి గర్వపడుతున్నానని, నిరసనలు కొనసాగించాలని వారికి పిలుపునిచ్చారు. ఎలక్టోరల్ రోల్స్ ప్రత్యేక సవరణలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టాలని నిర్ణయించాయి. అయితే, శాంతిభద్రతల కారణాలను చూపుతూ ఢిల్లీ పోలీసులు ఈ ప్రదర్శనకు అనుమతి నిరాకరించారు. నిరసన స్థలానికి చేరుకోవడానికి ప్రయత్నించిన పలువురిని అదుపులోకి తీసుకుని, భారీగా పోలీసులను మోహరించారు. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ పై వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఎన్నికల అంశాలపై కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు సాగిస్తున్న పోరాటంలో భాగంగానే రాహుల్ ఈ ప్రకటన చేశారు.

# ఉప ఎన్నికల్లో గెలిచినా మెజార్టీ మార్కుకు దూరంగానే...
## తమిళనాడు సిఎం విజయ్ సర్కారుపై అంచనాలు

**చెన్నై, అక్టోబరు 10:** తమిళనాడు ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి ఉపఎన్నికల్లో ఊరట లభించింది. ధారాపురం, మధురాంతకం అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఉపఎన్నికల్లో టీవీకే అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఈ గెలుపుతో 234 మంది సభ్యులున్న అసెంబ్లీలో టీవీకే బలం 107 నుంచి 109కి పెరిగింది. అయితే, ప్రభుత్వం నిలబడటానికి అవసరమైన సాధారణ మెజారిటీ మార్కు 118కి ఇంకా 9 స్థానాల దూరంలోనే ఉంది. దీంతో విజయ్ సర్కార్ స్థిరత్వానికి కాంగ్రెస్‌పార్టీ మద్దతు కీలకంగా కొనసాగుతోంది. గతంలో అన్నాడీఎంకే తరఫున గెలిచిన మరగతం కుమారవేల్ (మధురాంతకం), పి.సత్యభామ (ధారాపురం) తమ పదవులకు రాజీనామా చేసి టీవీకేలో చేరారు. తాజాగా జరిగిన ఉపఎన్నికల్లో వీరే టీవీకే గుర్తు విజిల్‌పై పోటీ చేసి మళ్లీ గెలిచారు. మధురాంతకంలో మరగతం కుమారవేల్ సమీప డీఎంకే అభ్యర్థిపై 20,040 ఓట్ల మెజారిటీతో గెలవగా, ధారాపురంలో సత్యభామ 9,471 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఈ రెండు చోట్లా అధికార కూటమికి ప్రధాన ప్రత్యర్థిగా భావించిన ఏఐఏడీఎంకే మూడో స్థానానికి పరిమితం కావడం గమనార్హం. ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 108 సీట్లతో టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించింది. సీఎం విజయ్ రెండు స్థానాల్లో గెలిచి, ఒకదానికి రాజీనామా చేయడంతో పార్టీ బలం 107కి తగ్గింది. ప్రస్తుతం కాంగ్రెస్ (5), వీసీకే, ఐయూఎంఎల్, వామపక్షాల మద్దతుతో టీవీకే మైనారిటీ ప్రభుత్వాన్ని నడుపుతోంది. కోర్టు కేసుల కారణంగా మరో ఐదు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఆ ఐదింటినీ టీవీకే గెలుచుకున్నా, పార్టీ బలం 114కు మాత్రమే చేరుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ మనుగడకు మిత్రపక్షాల మద్దతు, ముఖ్యంగా కాంగ్రెస్ సహకారం తప్పనిసరి. ఈ ఉపఎన్నికల ఫలితాలపై నేతలు భిన్నంగా స్పందించారు. ఇది సీఎం విజయ్ నాలుగు నెలల పాలనకు ప్రజలు ఇచ్చిన సర్టిఫికెట్ అని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు మాణికం ఠాగోర్ వ్యాఖ్యానించారు. అయితే, ఇది ద్రోహంతో సాధించిన తాత్కాలిక విజయమని డీఎంకే అధ్యక్షుడు ఎం.కె. స్టాలిన్ విమర్శించారు. డబ్బుబలానికి, వ్యక్తిగత విమర్శలకు వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన తీర్పు ఇదని సీఎం విజయ్ పేర్కొన్నారు.తాజా విజయాలతో టీవీకే బలం పెరిగినప్పటికీ,ప్రభుత్వ స్థిరత్వం మాత్రం మిత్రపక్షాలతో సత్సంబంధాలపైనే ఆధారపడి ఉంది.




# సిజెపి ఆందోళనతో రాష్ట్రాలను అలర్ట్ చేసిన కేంద్రం

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** రాజధాని నగరంలోని జంతర్‌మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తలపెట్టిన నిరసన నేపథ్యంలో కేంద్ర హోం శాఖ అప్రమత్తమైంది. దేశ రాజధానికి నిరసనకారులు చేరుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. ఢిల్లీ పోలీసులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించింది. అనుమతి లేకుండా ఢిల్లీలోకి ప్రవేశించే ప్రయత్నాలను అడ్డుకోవాలని స్పష్టం చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ శనివారం జంతర్‌మంతర్ వద్ద నిరసనకు పిలుపునిచ్చింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో ఈ ఆందోళన చేపట్టాలని నిర్ణయించింది. ఈ నిరసనకు అనుమతి నిరాకరించినట్లు కేంద్ర హోం శాఖ తన లేఖలో పేర్కొంది. అయినప్పటికీ వివిధ రాష్ట్రాల నుంచి సీజేపీ మద్దతుదారులు ఢిల్లీకి చేరుకునే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించినట్లు తెలిపింది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పోలీసు ఉన్నతాధికారులకు కేంద్ర హోంశాఖ ఈ మేరకు లేఖ రాసింది. రాష్ట్రాల నిఘా విభాగాలు, సరిహద్దు అధికారులు, రవాణా విభాగాలు, ఢిల్లీ పోలీసుల మధ్య నిరంతరం సమాచార మార్పిడి జరగాలని సూచించింది. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చట్ట పరిధిలో తక్షణ నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. నిరసన పేరుతో గతంలో జరిగిన కార్యక్రమాల్లో సీజేపీ మద్దతుదారులు అధికారుల ఆదేశాలను ఉల్లంఘించినట్లు హోం శాఖ ఆరోపించింది. వివిధ రాష్ట్రాల నుంచి ఢిల్లీకి వచ్చిన ఆందోళనకారుల కారణంగా గతంలో ప్రజా జీవనానికి అంతరాయం కలిగిందని, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు నష్టం వాటిల్లిందని లేఖలో పేర్కొంది. ఈసారి అలాంటి పరిస్థితులు తలెత్తకుండా చూడాలని స్పష్టం చేసింది. 2018లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడా కేంద్ర హోంశాఖ ప్రస్తావించింది. నిరసనల కోసం నిర్దేశించిన ప్రాంతాల్లో సభలు, సమావేశాల నిర్వహణకుసంబంధించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపింది. శాంతి భద్రతల పరిరక్షణ, చట్టాల అమలు అధికారుల బాధ్యతని స్పష్టం చేసింది. మరోవైపు, నిరసన నేపథ్యంలో రైల్వే ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురయ్యాయి.భద్రతా ఏర్పాట్ల కారణంగా పలు రైళ్లను రద్దుచేశారు. దీంతో శనివారం వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు అసౌకర్యానికి గురయ్యారు. కొందరు చివరి నిమిషంలో తమ ప్రయాణ ప్రణాళికలను మార్చుకోవాల్సి వచ్చింది.

# మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్ ఇతర విపక్ష ఎంపిల అరెస్టులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** రాజధాని ఢిల్లీలో శనివారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీ నామా చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసనల్లో పాల్గొన్న పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారితో పాటు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు, కేరళ మాజీ సీఎం పినరయి విజయన్ సహా పలువురు విపక్ష నేతలను కూడా నిర్బంధించి డిటెన్షన్ సెంటర్‌కు తరలించారు. ఎన్నికల కమిషన్, ఎన్నికల ప్రక్రియలకు సంబంధించిన ఆరోపణలపై విపక్షాలు తలపెట్టిన ఆందోళనల్లో పాల్గొనేందుకు మమతా బెనర్జీ ఢిల్లీకి వచ్చారు.సెంట్రల్ ఢిల్లీలోని సౌత్ అవెన్యూ సమీపంలో పోలీసులు ఆమెను అడ్డుకోవడంతో, సమీపంలోని బస్టాండ్‌లో బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో పోలీసులు ఆమెను, టీఎంసీ ఎంపీలు డెరెక్ ఓబ్రెయిన్, దోలా సేన్‌లను అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు ఇదే నిరసనలో పాల్గొనేందుకు తన నివాసం నుంచి బయటకు వస్తున్న అరవింద్ కేజ్రీవాల్‌ను పోలీసులు మార్గమధ్యంలోనే నిర్బంధించారు. కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, సీపీఎం ఎంపీ జాన్ బ్రిట్టాస్ వంటి ఇతర నేతలను కూడా అరెస్ట్ చేశారు. జంతర్ మంతర్ వద్ద సీజేపీ ఈ నిరసనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు ఢిల్లీ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ఢిల్లీకి చేరుకున్న సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ డిప్కేను కూడా పోలీసులు నిర్బంధించారు.

# అజింక్య షిండే పర్యవేక్షణలో సిజెపి నిరసనలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)లో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేతో పాటు పలువురు నేతలను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో ఉద్యమ బాధ్యతలు అజింక్య షిండే చేతికి వచ్చాయి. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ చేపట్టిన నిరసనలను ఇకపై ఆయనే నడిపించనున్నారు. మహారాష్ట్రకు చెందిన షిండే. దీప్కేకు అత్యంత సన్నిహితుడు. తనను, సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాలను పోలీసులు అరెస్టు చేస్తే ఉద్యమాన్ని షిండే ముందుకు తీసుకెళ్తారని దీప్కే ఓ వీడియోలో ప్రకటించారు. ఆయన సూచనల మేరకు షిండే నిరసన కారులకు పిలుపునిచ్చారు. జంతర్‌మంతర్ చేరుకోవాలని, పోలీసులు ఎక్కడ అడ్డుకున్నా అక్కడే నిరసన కొనసాగించాలని కోరారు. తమ ఐక్యతను చూసి ప్రభుత్వం భయపడుతోందని వ్యాఖ్యానించారు. మహారాష్ట్రకు చెందిన అజింక్య షిండే వయసు 35 ఏళ్లు. కంప్యూటర్ సైన్స్‌లో పట్టా పొందిన ఆయన పుణెలోని ఓ అంతర్జాతీయ ఐటీ సంస్థలో పనిచేశారు. ఆ తర్వాత ఉద్యోగాన్ని వదిలి ఆమ్ ఆద్మీపార్టీ (ఆప్)లో పూర్తిస్థాయి కార్యకర్తగా చేరారు. ఆయన తల్లిదండ్రులు తొలుత అలీబాగ్‌లో వ్యవసాయంచేసేవారని, తర్వాత లాతూర్‌కు వెళ్లి స్థిరపడ్డారని కథనాల ద్వారా తెలుస్తోంది.

# ఢిల్లీలో అప్రకటిత 'ఎమర్జెన్సీ': శశిథరూర్



**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. శనివారం ఢిల్లీలో కాక్‌రోచ్ జనతాపార్టీ (సీజేపీ) తలపెట్టిన నిరసనను అడ్డుకునేందుకు విధించిన కఠినమైన భద్రతా ఆంక్షలను ఆయన తప్పుబట్టారు. ఢిల్లీలో నెలకొన్న పరిస్థితులు అప్రకటిత ఎమర్జెన్సీని తలపిస్తున్నాయని ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వ్యాఖ్యానించారు. తాను తెల్లవారుజామున 2 గంటలకు ఢిల్లీకి తిరిగి వచ్చానని, ఇలాంటి పరిస్థితులను ఎప్పుడూ చూడలేదని థరూర్ పేర్కొన్నారు. కొన్ని వందల మీటర్లకే చెక్‌పోస్టులు, రోడ్లపై కాంక్రీట్ బారికేడ్లు, స్పైక్ స్ట్రిప్స్ ఏర్పాటు చేశారని తెలిపారు. నగరం అంతటా 22,000 మంది పోలీసులు, పారామి లటరీ బలగాలను మోహరించడం యుద్ధ వాతావరణాన్ని తలపిస్తోందన్నారు. సుమారు 250 రైళ్లు రద్దు కావడం, 45 మెట్రో స్టేషన్లు మూసి వేయడం, రాజధాని నడిబొడ్డున ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడం వంటి చర్యలు తిరోగమనానికి సంకేతమని విమర్శించారు.

# సంక్షిప్త వార్తలు

## భారతీయ సిబ్బంది ఉన్న చమురు ట్యాంకర్‌పై డ్రోన్ దాడి



**షార్జా, అక్టోబరు 10:** షార్జా తీరంలో పనామాకు చెందిన ఒక క్రూడాయిల్ ట్యాంకర్‌పై డ్రోన్ దాడి జరిగింది. ఈ దాడిలో నౌకలో ఉన్న 22 మంది భారతీయ సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్ వెల్లడించారు. ఎంటి జిఇఎం నెం.2 అనే చమురు ట్యాంకర్ యుఎఇ, షార్జా తీరంలో లంగరువేసే ప్రాంతంలో ఉంది. ఈ నౌకలో 22 మంది భారతీయ సిబ్బంది ఉన్నారు. ఈ నెల 9న ఈ ట్యాంకర్‌పై డ్రోన్ దాడి జరిగింది. అయితే, ఈ దాడి ఘటనలో 22 మంది భారతీయ సిబ్బంది సురక్షితంగా ఉన్నారు.

## మిస్సిసాగా నగర మేయర్‌గా ఎపి మూలాలున్న దీపికా దామెర్ల పోటీ



**టొరంటో, అక్టోబరు 10:** కెనడాలోని మిస్సిసాగా నగర మేయర్ పదవికి జరుగుతున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ మూలాలున్న దీపికా దామెర్ల తన ప్రచారంతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు ఆమె ఎంచుకున్న మార్గం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రముఖ హిందీ సినిమాపాటను తన ఎన్నికల హామీకి అనుగుణంగా మార్చి పాడి, సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. క్యా హువా తేరా వాదా అనే ఎవర్ గ్రీన్‌బాలీవుడ్ పాటకు కొత్త సాహిత్యం జోడించి, తాను మేయర్‌గా గెలిస్తే ఆస్తి పన్నులు పెంచ బోనని దీపిక హామీ ఇచ్చారు.

## సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ ధృవ్‌రాఠీ అరెస్టు

**బెంగళూరు, అక్టోబరు 10:** ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసనకు సిద్ధమవుతున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ధ్రువ్ రాఠీని గురుగ్రామ్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం ఉదయం ఆయన నివాసానికి చేరుకున్న పోలీసులు ఈ మేరకు అరెస్ట్ చేసినట్లు కాక్రోచ్ జనతా పార్టీ ఖాతాలో పేర్కొంది. ఆయనను అదుపులోకి తీసుకోవడానికి గల కారణాలపై స్పష్టత లేదు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా సీజేపీ జంతర్‌మంతర్ వద్ద నిరసనకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాఠీ సిద్ధమయ్యారు.

## ఎలాన్‌మస్క్ వ్యాఖ్యలకు కమల్‌హాసన్ కౌంటర్



**చెన్నై, అక్టోబరు 10:**టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ చేసిన వ్యంగ్య వ్యాఖ్యలపై ప్రముఖ సినీనటుడు, రాజ్యసభ ఎంపీ కమల్ హాసన్ తీవ్రంగా స్పందించారు. దేశవిధానాలను ఏ బిలియనీర్ నిర్దేశించలేరని స్పష్టంచేశారు. కమల్ వ్యాఖ్యలకు నటి, ఎంపీ కంగనా రనౌత్ మద్దతు తెలిపారు. భారత్‌లో స్టార్‌లింక్ సేవలకు లైసెన్సింగ్ ప్రక్రియలో జరుగుతున్న జాప్యంపై ఎలాన్‌మస్క్ సోషల్ మీడియాలో స్పందిస్తూ, భారత ప్రధాని అంబానీనా?అంటూ సెటైరిక్‌గా ట్వీట్ చేశారు. దీనిపై కమల్‌హాసన్ దీటుగా బదులిచ్చారు. ఏ బిలియనీర్ అయినా, అది భారతీయుడయినా, అమెరికన్ అయినా దేశ విధానాలను నిర్దేశించలేరు. ప్రతి దేశం తన సొంత ప్రయోజనాల ఆధారంగానే నిర్ణయాలు తీసుకుంటుంది' అని ఆయన పేర్కొన్నారు.

## ఐసిసి ఒక రోగ్ కోర్టు: మార్కో రూబియో



**వాషింగ్టన్, అక్టోబరు 10:** అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసీసీ)పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం శుక్రవారం విస్తృత ఆంక్షలు విధించింది. అమెరికాకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందన్న ఆరోపణలతో ఈచర్యలు చేపట్టింది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కోరూబియో వీడియో సందేశం ద్వారా ఆంక్షలను ప్రకటించారు. ఐసీసీని ఆయన రోగ్ కోర్టు (బాధ్యతారహిత న్యాయస్థానం)గా అభివర్ణించారు. ఐసీసీ రాజకీయ ప్రభావాలకు లోనైందని, యుద్ధ నేరాల విషయంలో ఇజ్రాయెల్ పౌరులు, అమెరికన్లపై చట్ట విరుద్ధంగా, అన్యాయంగా విచారణ జరిపేందుకు ప్రయత్నిస్తోందని అమెరికా ఆరోపించింది.

## సిజెపి నిరసనకారులున్న బస్సుపై రాళ్లు..

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతాపార్టీ (సీజేపీ) తలపెట్టిన నిరసన కార్యక్రమం ఢిల్లీలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఆందోళనకారులను పోలీసులు ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకున్నారు.ఈక్రమంలో అరెస్ట్ చేసిన నిరసనకారులను తరలిస్తున్న బస్సుపై జన్‌దేవాలన్ ప్రాంతంలో కొందరు రాళ్లదాడికి పాల్పడటం కలకలంరేపింది.అధికారులు తెలిపిన వివరాలప్రకారం, అదుపులోకి తీసుకున్న కొందరు కార్యకర్తలను పోలీసులు బస్సులో తరలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.

# రాజాం మున్సిపాలిటీ 32 వార్డులుగా పునర్విభజన

- గతంలో కంటే 8 వార్డులు పెరుగుదల
- వీటిపై 14 వరకు అభ్యంతరాలు స్వీకరణ
- 15 న తుది జాబితా విడుదల



**రాజాం (విజయనగరం జిల్లా), అక్టోబర్ 10, ప్రభాతవార్త :** రాజాం మున్సిపాలిటీలో 40 నుంచి 50 వేలు జనాభా ప్రాతిపదికన 24 వార్డు నుంచి 32 వార్డులుగా పునర్విభజన చేస్తున్నట్లు కమిషనర్ ఆకురాతి రామచంద్రరావు పత్రిక సమావేశంలో తెలిపారు.

ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ గతంలో 24 వార్డులు ఉండేవి. ప్రస్తుతం జనాభా ప్రాతిపదికన అవి 32 గా పునర్విభజన చేస్తున్నట్లు తెలిపారు. ఈ వార్డుల విభజన అంశంపై స్థానికులకు ఎటువంటి అభ్యంతరాలు ఉన్నచో 14 లోపల కార్యాలయంలో సంప్రదింపు వలసిందిగా కోరారు. తదుపరి తుది జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. ఈ విధంగా వార్డులను విభజించారు

**వార్డు 1:** ఉత్తర దిశగా గడ్డి ముడిదాం రోడ్డు నుంచి పాలకొండ రోడ్డు అయ్యప్ప స్వామి గుడి వరకు అలాగే తూర్పు దిశగా అయ్యప్ప స్వామి గుడి నుంచి కేర్ హాస్పిటల్ రోడ్డు జంక్షన్ సంపత్ సంపత్ వినాయక గుడి వరకు. దక్షిణ దిశగా సంపత్ వినాయక గుడి నుంచి బుచ్చిం పేట సచివాలయం వరకు. పడమర దిశగా బుచ్చింపేట సచివాలయం నుంచి సర్వే నంబర్ 2 గడ్డి ముడిదాం రోడ్డు వరకు.

**వార్డు2:** బుచ్చిం సచివాలయం, వినాయక గుడి, విజేశ్వర పెట్రోల్ బంకు, రాజీవ్ నగర్ రోడ్డు వరకు. అయ్యప్ప స్వామి గుడి నుంచి అలాగే విజేశ్వర పెట్రోల్ బంక్ నుంచి బుచ్చిం పేట వీర్రాజు చెరువు, బురదల పోలమ్మ గుడి జంక్షన్, దోలపేట చెక్ పోస్ట్ నుంచి మల్లమ్మ చెరువు ట్యాంక్ బంద నుండి కొత్త చెరువు బంద వరకు, అలాగే వీర్రాజు చెరువు నుంచి బుచ్చంపేట సచివాలయం వరకు. **వార్డు 3 :** పాలకొండ రోడ్డు అయ్యప్ప గుడి నుండి పొనుగుటి వలస గ్రామం, పొనుగుటివలస సర్వే నెంబర్ 204 నుంచి సచివాలయం వరకు. అలాగే దంకలమిల్లి జంక్షన్ డోలపేట చెక్‌పోస్ట్. **వార్డ్ 4:** పొనుగుటు వలస తమ్మి నాయుడు చెరువు, చెరువు నుండి ఈనమల వీధి మరియు పొనుగుటి వలస సచివాలయం వరకు, **వార్డు 5:** డొంకల మిల్లు మారుతీ నగర్ నాలుగో లైన్, మెయిన్ రోడ్ నుండి డొంకల మిల్లు, **వార్డు 6:** మారుతి నగర్ నాలుగో లైన్ నుంచి డోలపేట చెక్ పోస్ట్ వరకు, వార్డు 7 డోలపేట చెక్ పోస్ట్ నుంచి మారుతి నగర్ మొదటి వీధి, వాసవి నగర్ బాబా నగర్ మొదటి వీధి నుంచి మెయిన్ రోడ్ వరకు. వార్డు 8 మారుతి నగర్, బీసీ హాస్టల్ వరకు అక్కడినుండి అంబేద్కర్ జంక్షన్ వరకు, బాబానగర్. వార్డ్ 9 అంబేద్కర్ జంక్షన్, ఐసిఐసి బ్యాంకు, మూగ చెవుడు పాఠశాల వరకు. వైయస్సార్ పార్క్ నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు. **వార్డు 10:** సారధి విలేజ్ నుంచి చర్చ్ రోడ్డు వరకు గర్ల్స్ హై స్కూల్. వార్డు 11 ఇందిరమ్మ కాలనీ, పెద్దవీధి చిన్న వీధి సారధి, వార్డు 12 పాత ఎమ్మార్వో ఆఫీస్ వైయస్సార్ పార్క్, వార్డు 13 కాకర్ల వీధి సచివాలయం పాత ఎమ్మార్వో ఆఫీస్ రంగప్ప చెరువు మేదర వీధి. **వార్డు 14 :** మేదర్ వీధి, బజార్ మెయిన్ రోడ్డు. **వార్డ్ 15:** కొండకు వీధి, కంచర వీధి వాసవి కళ్యాణమండపం. కన్యక పరమేశ్వరి గుడి. వార్డు 16 బొబ్బిలి జంక్షన్ నుండి కొండక వీధి ,కుమ్మరి వీధి, పోలీస్ స్టేషన్ రోడ్డు సిబిఎం చర్చి. వార్డు 17 సంత మార్కెట్ ఏ జె సి స్కూలు వాసవి కళ్యాణ మండపం కాకర్ల వీధి శివాలయం గుడి లచ్చయ్యపేట 4 వ లైను చీపురుపల్లి మెయిన్ రోడ్డు. వార్డు 18 వేద లక్ష్మీరైస్ మిల్ సీతామాలక్ష్మి థియేటర్ జంక్షన్ వీర బ్రహ్మేంద్ర స్వామి గుడి మేదర వీధి వెంకటేశ్వర ఫంక్షన్ హాల్. **వార్డు 19:** శ్యాం పురం రోడ్డు రంగప్ప చెరువు బంధ ప్రభాకర్ స్కూల్ జంక్షన్ చీపురుపల్లి రోడ్డు. **వార్డు 20:** గాయత్రి కాలనీ సారథి గ్రామం సర్వేనెంబర్ 196 వరకు. తమ్మయ్య పేట పెట్రోల్ బంక్ చీపురుపల్లి రోడ్ లో ఉన్న హనుమాన్ గుడి వరకు. **వార్డు 21:** కొత్తవలస గ్రామం, రామమందిరం వీధి పోతయ్య చెరువు, తమ్మయ్య పెట్రోల్ బంక్ వరకు. వార్డు 22 గోపాలపురం కొంత కొత్తవలస గ్రామం చీపురుపల్లి రోడ్లో హనుమాన్ గుడి వరకు వార్డు 23 ఎంపీడీవో కార్యాలయం నుంచి లక్ష్మి దంత వైద్యశాల వరకు. మెంతిపేట మీనాక్షి కాలనీ ఆదర్శ నగర్ కాలనీ. **వార్డ్ 24:** సెంటెన్స్ హాస్పిటల్. మెంతి పేట స్మశాన వాటిక . మెయిన్ రోడ్డు వరకు అక్కడినుండి లక్ష్మీ డెంటల్ హాస్పిటల్ వరకు. **వార్డు 25:** వస్త్రపురి కాలనీ, మొదటి వీధి ఆదర్శ నగర్ బౌండరీ లైన్. సర్వే నెంబర్ 40 గోపాలపురం వరకు. **వార్డు 26:** వరలక్ష్మి జ్యూట్ మిల్లు వస్త్రపు కాలనీ మొదటి విధి నుంచి మెయిన్ రోడ్డు వరకు. అలాగే గోపాలపురం సర్వే నెంబర్ 40 వరకు. **వార్డు 27:** బొబ్బిలి రోడ్డు నుంచి కొండం పేట గ్రామం, శాంతినగర్ వార్డు 28. సర్వే నెంబర్ 1 కొండవీటి విలేజ్ నుండి బుచ్చంపేట సచివాలయం, టిట్కో గృహాలు, వీర్రాజు ట్యాంక్ బంద చిన్నయ్య చెరువు వరకు. వార్డు 29 కొండంపేట ఆంజనేయ గుడి, ఎస్సీ చిన్న వీధి 4 వ లైన్ వరకు. ఆర్సి ఎం స్కూల్ వరకు శాంతినగర్ కాలనీ వరకు **వార్డు 30:** ఆర్ సి ఎం స్కూల్ నుంచి బొబ్బిలి రోడ్డు వరకు. ప్రభాకర్ స్కూలు కొంత భాగం గాయత్రి నగర్ వార్డు 31. ఎస్సీ పెద్ద హరిజన వీధి కమ్యూనిటీ భవనం నుంచి తెలగ మొదట వీధి వరకు. గొల్ల వీధి చాకలి వీధి. వార్డు 32. డోలపేట చెక్ పోస్ట్ నుంచి అంబేద్కర్ వరకు. కొంత భాగం హరిజన చిన్న వీధి ఈ విధంగా క్లాక్ వైస్ డైరెక్షన్లో హద్దులను నిర్ణయించి 32 వార్డులుగా విభజించారు.

## అల్లూరి స్మృతి వనం ఏర్పాటుకు కృషి చేస్తా

- కేంద్రమంత్రి భూపతి రాజు



**భీమవరం, అక్టోబర్ 10 (ప్రభాతవార్త),:** అమరావతి రాజధానిలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్మృతి వనం ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ హామీ ఇచ్చారు. అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. భీమవరంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్లు కేంద్ర మంత్రిని కలిసి, కార్పొరేషన్ అభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలను వివరించారు. కార్పొరేషన్‌కు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలని, రిజర్వ్ నిధులు కేటాయించాలని, అమరావతిలో అల్లూరి సీతారామరాజు స్మృతి వనం నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన శ్రీనివాస వర్మ మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు ఒక సామాజిక వర్గానికో, రాష్ట్రానికో పరిమితమైన నాయకుడు కాదని, యావత్ దేశం గర్వించదగ్గ స్వాతంత్ర్య సమరయోధుడని కొనియాడారు. ఆయన త్యాగం, ధైర్యసాహసాలు, దేశభక్తి భావితరాలకు నిరంతరం స్ఫూర్తినిస్తాయని తెలిపారు. భీమవరంలో క్షత్రియ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 30 అడుగుల అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆవిష్కరించిన విషయాన్ని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో అమరావతిలో స్మృతి వనం ఏర్పాటు చేస్తే అల్లూరి జీవిత చరిత్ర, స్వాతంత్ర్య పోరాటం, ఆయన చేసిన త్యాగాలను భావితరాలకు మరింత చేరువ చేయవచ్చన్నారు.

**ప్రభుత్వం దృష్టికి ప్రతిపాదనలు**

అమరావతిలో స్మృతి వనం ఏర్పాటుకు అవసరమైన స్థలం కేటాయించేలా కృషి చేస్తానని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. రాబోయే ఒకటి రెండు నెలల్లో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌తో పాటు అధికారులతో చర్చించి, ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. క్షత్రియ కార్పొరేషన్ అభివృద్ధికి కూడా సహకరిస్తానని స్పష్టం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ. గఫూర్ తనయుడు కిరణ్ మృతి పట్ల లోకేష్ సంతాపం

**విజయవాడ,అక్టోబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** సీపీఎం నేత, మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ. గఫూర్ గారి తనయుడు కిరణ్ మృతి పట్ల ఏపీ మానవ వనరుల శాఖా మంత్రి నారాలోకేష్ ప్రగాఢ సంతాపం తెలియజేసారు. “ఎక్స్” వేదికగా చేసిన పోస్టులో అమెరికాలో సీనియర్ డేటా సైంటిస్టుగా పనిచేస్తున్న కిరణ్ ఆకస్మిక మరణం ఆ కుటుంబానికి తీరని లోటు. గఫూర్ గారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కిరణ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని లోకేష్ పేర్కొన్నారు, పాకాల బీచ్‌లో స్నానానికి దిగి పలువురు యువకులు మృతిచెందడం పట్ల నారా లోకేష్ దిగ్భ్రాంతి

ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాకాల బీచ్ లో సముద్ర స్నానానికి దిగి పలువురు యువకులు మృతిచెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని “ఎక్స్” వేదిక నారా లోకేష్ పేర్కొన్నారు. గల్లంతైన వారి కోసం అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించాం. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది. మృతుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

## సిఇసి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసేంత వరకు ఉద్యమిస్తాం

- అనంతలో యుజెసి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త బ్యూరో:** ఏకపక్షంగా వ్యవహరిస్తున్న కేంద్ర ఎన్నికల సంఘం సిఈసి జ్ఞానేష్‌కుమార్ తక్షణమే రాజీనామా చేయా ల్సిందేనని అఖిల పక్ష నేతలు డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అనంతపురం నగరంలో యుజెఎసితోపాటు అఖిల పక్ష పార్టీల నేతలు శనివారం భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. నగరంలోని టవర్‌క్లాక్ వద్ద మహాత్మాగాంధీ విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అక్కడి నుండి సప్తగిరి సర్కి ల్ వరకు ర్యాలీని నిర్వహించారు. నిరసన కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్య క్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, సిపిఐ నాయకులు జగదీష్, కాంగ్రెస్ నాయకులు దాదాగాంధీ, యుజెఎసి కన్వీనర్ జాఫర్‌లతోపాటు ప్రజా సంఘాల నేతలు, వామపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రధాన కమి షనర్ జ్ఞానేష్‌కుమార్ ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఎన్నికలప్రధాన కమిషనర్ స్వతంత్ర్యంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. అయితే జ్ఞానే ష్కుమార్ అందుకు భిన్నంగా ఒక పార్టీకి అనుకూలంగా పని చేస్తూ ప్రజా స్వామ్యాన్ని కాలరాస్తున్నారని విమర్శించారు. ఎస్ఐఆర్ పేరిట దేశ వ్యాప్తం గా 13 కోట్లకుపైగా ఓట్లను తొలగించారన్నారు.

## 271 మద్యం దుకాణాలకు రెండో విడత నోటిఫికేషన్

- 19 అర్ధరాత్రి వరకు దరఖాస్తులు



**అమరావతి, అక్టోబర్ 10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో 2026-27 మద్యం దుకాణాల విధానంలో భాగంగా తొలి విడతలో కేటాయింపు కాని 271 ఏ4 మద్యం దుకాణాలకు ప్రభుత్వం రెండో విడతలో నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఈ దుకాణాలను లాటరీ పద్ధతిలో కేటాయించనున్నారు. తొలి విడతలో మిగిలిపోయిన దుకాణాలకు కేటాయిం పులు పూర్తి చేసేందుకు ఈ చర్య తీసుకున్నట్లు నిషేధ, ఎక్సైజ్ శాఖ కమిషనర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,736 ఏ4 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ ఇవ్వ గా, 2,929 దుకాణాలు పునరుద్ధరణ ద్వారా, 517 దుకాణాలు తొలి విడత లాటరీ ద్వారా కేటా యించి నట్లు వివరించారు. మరో 19 దుకాణా లకు గడువు పొడిగింపు ద్వారా కేటాయింపులు జరిగాయని తెలిపారు. మొత్తంగా 3,465 దుకా ణాల కేటాయింపు ప్రక్రియ పూర్తయిందని, ఇది మొత్తం దుకాణాల్లో సుమారు 93 శాతమని పేర్కొన్నారు. రెండో విడత నోటిఫికేషన్‌లో 267 సాధారణ కేటగిరీ దుకాణాలు, నాలుగు రిజ ర్వుడు కేటగిరీ దుకాణాలు ఉన్నాయి. అర్హత కలి గిన ఆసక్తిగల వారు నిబంధనల ప్రకారం ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసు కోవ చ్చు. ఒక్కో దుకాణానికి తిరిగి చెల్లించని దరఖా స్తు రుసుము రూ.3 లక్షలుగా నిర్ణయించారు. దరఖాస్తులను అక్టోబర్ 19వ తేదీ అర్ధరాత్రి వరకు స్వీకరిస్తారు. అక్టోబర్ 21వ తేదీ ఉదయం 8 గంటలకు సంబంధిత జిల్లా కలెక్టర్ల కార్యా లయాల్లో లాటరీ నిర్వహిస్తారు. ఎంపికైన దరఖా స్తుదారులకు అదే రోజు సమాచారం అందిస్తారు. కేటాయింపుల ప్రక్రి యను ఎక్సైజ్ నిబంధనలకు అనుగుణంగా పారదర్శ కంగా నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు. అర్హులైన వారు గడువులో గా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లాల వారీగా వైఎస్సార్ కడపలో అత్యధికంగా 33 దుకాణాలకు నోటిఫికేషన్ ఇచ్చారు. ఎస్పీఎస్ నెల్లూరులో 24, గుంటూరు, తిరుపతి జిల్లాల్లో 19 చొప్పున, పశ్చిమ గోదావరిలో 17, ప్రకా శంలో 16, అనంతపురంలో 15 దుకాణాలు ఉన్నాయి. అనకాపల్లి, కృష్ణా జిల్లాల్లో 13 చొప్పు న, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో 12 చొప్పున, మార్కాపురంలో 11, శ్రీకాకుళంలో 10 దుకా ణాలకు నోటిఫి కేషన్ జారీ చేశారు. కాకినాడ, నంద్యాల జిల్లాల్లో ఎనిమిది చొప్పున, శ్రీ సత్య సాయి జిల్లాలో ఏడు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమలో ఆరు, ఏలూరు, విశాఖపట్నం, విజ యనగరం జిల్లాల్లో ఐదు చొప్పున దుకాణాలు ఉన్నాయి. అన్నమయ్యలో నాలుగు, చిత్తూరులో మూడు, అల్లూరి సీతారామరాజు, కర్నూ లు, ఎన్టీఆర్ జిల్లాల్లో రెండు చొప్పున దుకాణాలకు నోటిఫికేషన్ ఇచ్చారు. తూర్పు గోదావరి, పోల వరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో రెండో విడతలో నోటిఫికేషన్ ఆవశ్యకత లేదు.



## చంద్రబాబు బిసిలకు క్షమాపణ చెప్పాలి:జగన్

**విజయవాడ,అక్టోబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 3 4 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామంటూ చంద్ర బాబు చేసిన వాగ్దానాలు పచ్చి బూటకమని, సు ప్రీంకోర్టు తాజా తీర్పుతో ఆయన నయవంచన పూర్తిగా బట్టబయలైందని మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలను నమ్మించి మోసం చేయడంలో ఆయన 420 అని మరోమారు స్పష్టమైందన్నారు. ఇప్పటికైనా బీసీలకు క్షమా పణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ‘ఎక్స్’లో పోస్టు చేశారు. చంద్రబాబు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ మీరు నమ్మించి వంచించారని సాక్షాత్తూ సుప్రీంకోర్టు సాక్షిగా నిర్ధారణ అయింది. మీరు పెద్ద మో సకారి అని మరో సారి తేలిపోయింది. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ పేరిట మీరు ఇచ్చిన హామీలు మోసం. గతంలో మా ప్రభుత్వంలో వారికి వచ్చే పథకాలు రద్దు చేయడం మరొక మోసం. విద్యా దీవెన, వసతి దీవెనలకు దాదాపు రూ.9 వేల కోట్లు బకాయి పెట్టి చేస్తున్నది ఇంకో దారుణమైన మోసం. 143 హామీలతో మీరు ఇచ్చిన మేనిఫెస్టో అతిపెద్ద మోసం. చివరకు బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నట్టు మీరు మభ్యపెట్టింది కూడా ఒక ఘరానా మోసమే అని వైఎస్ జగన్ పోస్ట్ చేశారు.

## స్థానిక ఎన్నికల్లో వైసిపికి రక్షణ కవచంలా లీగల్ సెల్

- పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ,అక్టోబరు 10,ప్రభాతవార్తప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థు లకు లీగల్ సెల్ రక్షణ కవచంలా, అవసరమై నప్పుడు న్యాయపరమైన ఆయుధంలా నిలవాలని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ లీగల్ సెల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శులు పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పూడి శ్రీహరి, లీగల్ సెల్ స్టేట్ ప్రెసిడెంట్ మలసాని మనోహ ర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర కమి టటీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సం దర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత కీలకమైన దశ లోకి వెళ్తున్నాయని, పార్టీ లీగల్ సెల్ ఇక సాధారణ అనుబంధ విభాగంగా కాకుండా ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని న్యాయపరంగా పర్యవేక్షించే వ్యవస్థగా పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో చట్టాలు, నిబంధనలు, ఎన్నికల వ్యవ స్థలు ఉన్నప్పటికీ అవి సక్రమంగా అమలవ డం లేదని ఆయన అన్నారు. 2024 ఎన్నికల తర్వాత వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు, దాడులు, వేధింపులు జరిగాయని, అలాంటి పరిస్థితుల్లో లీగల్ సెల్ కార్యకర్తలకు అండగా నిలిచిందని అభినందించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పెద్ద సంఖ్యలో చనిపోయినవారి, డూప్లికేట్, అనర్హ ఓట్లు తొలగిస్తున్న పరిస్థితుల్లో, కొత్త ఓటర్ల జాబితా అందుబాటులోకి రాకముందే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు ప్రభుత్వం తొందరపడుతోందని సజ్జల అన్నారు. ఎస్ఐఆర్ ఫైనల్ జాబితా త్వరలోనే రావాల్సి ఉన్నప్పుడు, దానికి ముందే నోటిఫికేషన్ ఇవ్వాలనే ప్రయత్నం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. కొత్తగా ఓటు హక్కు పొందినవారిని జాబితాలో చేర్చకుండా ఎన్నికలు నిర్వహిస్తే వారి రాజ్యాంగబద్ధ హక్కు దెబ్బతింటుందని అన్నారు.

**బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వాలి**

బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిషన్ నివేదికను ప్రజలకు అందుబా టులో పెట్టకుండా శాతం నిర్ణయించడం ఏ ప్రాతి పదికన జరిగిందో వెల్లడించాలని సజ్జల డిమాండ్ చేశారు. కమిషన్ నివేదికను పబ్లిక్ డొమైన్‌లో పె ట్టి, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు ఆధారాలు వెల్లడించాలని అన్నారు.

**నామినేషన్ దశ నుంచే అప్రమత్తంగా ఉండాలి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో అసలు పోరాటం నామినేషన్ దశ నుంచే ప్రారంభమవుతుందని సజ్జల అన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు, ఎన్ఓ సీలు, ఇతర అవసరమైన సర్టిఫికెట్లు ఇవ్వకుండా అభ్యర్థులకు ఇబ్బందులు సృష్టించే అవకాశం ఉం దని, అందువల్ల ముందుగానే అన్ని డాక్యు మెం ట్లు సిద్ధం చేయించాలని సూచించారు. రిజర్వే షన్లు ప్రకటించిన తర్వాత నామినేషన్లకు చాలా తక్కువ సమయం ఉండే అవకాశం ఉన్నందున, అభ్యర్థులు, ప్రత్యామ్నాయ అభ్యర్థులు, అవ సరమైన లీగల్ టీమ్‌లను ఇప్పటి నుంచే సిద్ధం చేయాలని చెప్పారు. ప్రతి గ్రామం, మండలం, నియోజకవర్గం, జిల్లా స్థాయిలో అందుబాటులో ఉండే న్యాయవాదులను మ్యాపింగ్ చేసి, వారి కాంటాక్ట్ వివరాలను కంప్యూటరైజ్ చేయాలని సజ్జల సూచించారు.

## జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

**తిరుపతి,అక్టోబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో శనివారం తిరుపతిలోని బైరాగిపట్టెడ పద్మావతి పార్క్ సర్కిల్‌లో నిరసన చేపట్టారు. ఈ కార్యక్ర మానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పి. హరనాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పత నం ప్రారంభమైందని, రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ మోదీ ప్రభు త్వం నిరంకుశ పాలన సాగిస్తోందని తీవ్రస్థాయి లో విమర్శించారు. సర్ ప్రక్రియ పేరుతో 13.70 కోట్ల ఓట్లను తొలగించి, అర్హులైన పౌరుల ఓటు హక్కును హరిస్తున్నారని ఆరోపించారు. ప్రతి పక్షాలు శాంతియుతంగా నిరసన తెలిపేందుకు పిలుపునిస్తే కేంద్ర ప్రభుత్వం భయపడి నిర్బంధ చర్యలకు దిగుతోందని




హరినాథరెడ్డి మండిపడ్డా రు. మెట్రో స్టేషన్ల మూసివేత, రైళ్ల రద్దు, ప్రతి పక్ష నేతల అరెస్టులు, భారీగా భద్రతా బలగాల మోహరింపు, ఇంటర్నెట్ సేవల నిలిపివేత వంటి చర్యలు ఢిల్లీలో అప్రకటిత ఎమర్జెన్సీని తలపి స్తున్నాయని విమర్శించారు.

## బిసిలకు 34శాతం రిజర్వేషన్లపై వ్యతిరేకంగా వైసిపి సమరం

**బిసి సంక్షేమ సంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి షణ్ముగం**



**చిత్తూరురూరల్, అక్టోబరు 10 ప్రభాతవార్త:** బిసిలకు 34శాతం రిజర్వేషన్లపై వైకాపా వ్యతిరేకంగా కోర్టుల ద్వారా అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని, రిజర్వేషన్లకు కూటమి ప్రభుత్వం కట్టుబడి వుందన్న చంద్రబాబు ప్రకటనను స్వాగతిస్తున్నట్లు బిసి సంక్షేమ సంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి షణ్ముగం తెలిపారు. చిత్తూరు బిసి సంక్షేమసంఘ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 34శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై వైసిసి కోర్టుల ద్వారా అడ్డుకోవాలని తమ పార్టీకి చెందిన వ్యక్తుల ద్వారా హైకోర్టులో వ్యాజ్యం వేసి బిసిల రాజకీయ హక్కులను అడ్డుకోవడమే కాకుండా కపట ప్రేమను చూపిస్తుందన్నారు. వైసిపి పార్టీకి నిజంగా చిత్తశుద్ది వుండే చంద్రబాబునాయుడు ప్రకటించినట్లు వైకాపా పార్టీ కూడా 34శాతం రిజర్వేషన్లు బిసి వర్గాలకు ఇస్తామని తక్షణం ప్రకటన చేయాలని డిమాండ్ చేసారు. గత వైసిపి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను తగ్గించడంతో ప్రస్తుత ప్రభుత్వం 34శాతం రిజర్వేషన్లు పునరుద్దరించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ కొన్ని దుష్టశక్తులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో వాటికి న్యాయపరమైన అడ్డంకులు ఎదురవుతున్నాయన్నారు. బిసిలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34శాతం రిజర్వేషన్లు అమలైతే సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పీటిసిలు, కార్పొరేటర్లుగా ప్రాతినిధ్యం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. న్యాయస్థానంలో వ్యతిరేకంగా తీర్పు వచ్చినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయంకు జాతీయ బిసి సంక్షేమసంఘం కూటమి అభ్యర్థులకు సంపూర్ణమైన మద్దతునిస్తుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ప్రతీ చోట గెలిపించడంలో క్రియాశీలకమైన పాత్ర పోషించాలని రాష్ట్రంలోని బిసి వర్గాలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

## పాలకొల్లులో పరిశుభ్రత, ప్రజారోగ్యమే లక్ష్యం

**మంత్రి డా. నిమ్మల**



**పాలకొల్లు, అక్టోబర్10, (ప్రభాతవార్త):** పాలకొల్లు పట్టణాన్ని పరిశుభ్రతలో, ప్రజారోగ్యంలో ఆద ర్శంగా నిలపడమే తన ముందున్న ఏకైక లక్ష్యం అని మంత్రి డా. నిమ్మల రామానాయుడు అన్నా రు. శనివారం పట్టణంలో పారిశుధ్య నిర్వహణ, ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ మంత్రి నిమ్మల శనివారం తెల్లవారుజామున సైకిల్‌పై పట్టణంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సం దర్భంగా ఆయన మున్సిపల్ కార్యాలయం, టి డ్కో గృహాల కాలనీలో పారిశుధ్య పరిస్థితులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. పారిశుధ్య కార్మికులతో మాట్లాడి పట్ట ణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు బాధ్యతతో పని చేయాలని సూచించారు. టిడ్కో కాలనీలో మంచి నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించి స్థానికుల సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మం త్రి మాట్లాడుతూ పాలకొల్లులో దీర్ఘకాలంగా ఉన్న డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 12వ వార్డు సూర్యతేజ నగర్‌లోని డంపింగ్ యా ర్డులో పేరుకుపోయిన 76 వేల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించినట్లు వెల్లడించారు. ఎడ్లబజారు ప్రాంతంలో చెత్త తొలగింపు పనులను రెండు, మూడు నెలల్లో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. భవిష్యత్తులో పట్టణంలో ఎక్కడా చెత్త పేరుకు పోకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపా రు. పారిశుధ్య నిర్వహణలో అధికారులు, కార్మికు లు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలు కూ డా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా సహకరించి పట్టణ పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని మంత్రి కోరారు.

## విమానాశ్రయం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి : ఎంపి గురుమూర్తి



**వెంకటగిరి, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** తిరుపతి విమా నాశ్రయాన్ని ప్రైవేటీకరించే నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం పునఃపరిశీలించాలని ఎంపీ మద్దిల గురుమూర్తి కోరారు. ఈ మేరకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజ రపు రామ్మోహన్ నాయుడుకు ఆయన లేఖ రాశారు. తిరు పతి విమానాశ్రయాన్ని భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలోనే అభివృద్ధి చేసి, నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. తిరుమల, తిరుపతి దేశంలోనే అత్యంత ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాల్లో ఒకటని, ఇక్కడికి వచ్చే భక్తులు, పర్యాటకులు, విద్యార్థులు, వైద్యం కోసం వచ్చే వారు, వ్యాపారవేత్తలు, రాయలసీమ ప్రజలకు తిరుపతి విమానాశ్రయం అత్యంత కీలకమైన రవాణా సౌకర్యమని గురుమూర్తి పేర్కొన్నారు. విమానాశ్రయ అభివృద్ధిని కేవలం వాణిజ్య లాభనష్టాల కోణంలో కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండే విమాన ప్రయాణం, సరసమైన ఛార్జీలు, ప్రాంతీయ అభివృద్ధి వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టాలని కోరారు. ప్రైవేటు నిర్వహణలో పెట్టుబడుల రికవరీ, రాయితీ ఒప్పందాలకు సంబంధించిన ఆర్థిక బాధ్యతల కారణంగా విమానాశ్రయ రుసుములు పెరిగే అవకాశం ఉందని ఎంపీ ఆందోళన వ్యక్తం చేశారు. ల్యాండింగ్, పార్కింగ్, ఇతర ఏరోనాటికల్ రుసుములతో పాటు ప్రయాణికులపై విధించే వివిధ ఛార్జీలు పెరిగితే, చివరకు విమాన టికెట్ ధరలపై అదనపు భారం పడే అవకాశం ఉందన్నారు. ప్రైవేటు నిర్వహణలో ఉన్న కొన్ని విమానాశ్రయాల్లో పార్కింగ్ వంటి సేవలకు అధిక రుసుములు వసూలు చేస్తున్న పరిస్థితులను కూడా కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. తిరుపతి విమానాశ్రయంపై ఆధారపడి జీవిస్తున్న టాక్సీ డ్రైవర్లు, చిన్న వ్యాపారులు, స్థానిక సేవా రంగానికి చెందిన వేలాది మంది జీవనోపాధిపై కూడా ప్రైవేటీకరణ ప్రభావాన్ని అంచనా వేయాలని కోరారు. భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ వార్షిక గణాంకాల ప్రకారం 2025, 26లో తిరుపతి విమానాశ్రయం నుంచి సుమారు 13 వేల విమాన రాకపోకలు నమోదై, దాదాపు 11.96 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించారని గురుమూర్తి తెలిపారు. 2024, 25తో పోలిస్తే విమాన రాకపోకలు సుమారు 9.8 శాతం, ప్రయాణికుల సంఖ్య సుమారు 20.1 శాతం పెరిగిందని పేర్కొన్నారు. తిరుపతి విమానాశ్రయ అభివృద్ధి, ఆధునికీకరణకు తాము వ్యతిరేకం కాదని, అయితే ప్రజా ప్రయోజనాలు, సరసమైన విమాన ప్రయాణం, స్థానిక ఉపాధి, మెరుగైన విమాన కనెక్టివిటీకి ప్రాధాన్యత ఇవ్వాలనిస్పష్టం చేశారు. అదనపు దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులు, మెరుగైన మౌలిక వసతులు, అధిక విమాన సామర్థ్యాన్ని కల్పించేలా భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలోనే తిరుపతి విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

11 - 10Pg9th cheli.qxd:11 - 10Pg9th cheli.qxd 1/1/02 6:04 AM Page 1





# న్యాయపీఠంపై ముగ్గురు స్త్రీ మూర్తులు

'ముదితల్ నేర్వగరాని విద్య గలదే ముద్దార నేర్పించినన్' అన్నది కవి వాక్కు . అలా అన్నట్టుగానే వివిధ రంగాల్లో ఆడవాళ్లు అన్నిటిలో సాటిలేని మేటిగా ఎదుగుతున్నారు. సమయపాలనలో, పరిపాలనలో, న్యాయ పాలనలోనూ వారికి వారే సాటి. గుజరాత్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సునీతాఅగర్వాల్ తాజాగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి గా బాధ్యతలను చేపట్టడంతో సుప్రీంకోర్టులో ఇప్పుడు ముగ్గురు మహిళా న్యాయమూర్తులు ఉన్నారు. సుప్రీంకోర్టులో ఒకేసారి అత్యధికంగా నలుగురు మహిళా న్యాయమూర్తులు ఉండేవారు. ఆగస్టు 2021 నుండి సెప్టెంబరు 2022లో జస్టిస్ ఇందిరాబెనర్జీ పదవీ విరమణ చేసే వరకు, జస్టిస్‌లు ఇందిరా బెనర్జీ, హిమాకోహ్లీ, బి.వి. నాగారత్న , బేలా త్రివేది ఏకకాలంలో పదవిలో ఉన్నారు. జస్టిస్ హిమాకోహ్లీ సెప్టెంబరు 2024లో పదవీ విరమణ చేయగా, ఆ తర్వాత మే 2025లో జస్టిస్ బేలా ఎం. త్రివేది పదవీ విరమణ చేశారు. మే 2025లో జస్టిస్ త్రివేది పదవీ విరమణ చేసిన తర్వాత, ఒక సంవత్సరం తర్వాత జస్టిస్ మోహన పదోన్నతి పొందే వరకు జస్టిస్ నాగారత్న ఏకైక మహిళా న్యాయమూర్తిగా ఉన్నారు.గమనించదగ్గ విషయం ఏమిటంటే, జస్టిస్ మోహన తర్వాత భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీజియం ఒక మహిళా న్యాయమూర్తిని నియమించడం ఇది రెండవసారి.వీరి నేతృత్వంలో మహిళా న్యాయసాధికారత వర్ధిల్లుతుందని ఆశిద్దాం.. ★

## అటుకుల బూరెలు ..



బియ్యప్పిండి రెండుకప్పులు, మినపప్పు, బెల్లం తరుగు: ఒకటిన్నర కప్పు, మందంగా ఉండే అటుకులు: రెండు కప్పులు, కొబ్బరి తురుము: అరకప్పు, ఉప్పు: పావుచెంచా, యాలకుల పొడి: పావుచెంచా, నూనె: వేయించేందుకు సరిపడా. **తయారీ విధానం :** 1. మినపప్పును నాలుగైదు గంటలు నానబెట్టుకుని ఆ తరువాత మెత్తగా రుబ్బి పెట్టుకోవాలి. ఇందులో బియ్యప్పిండి,ఉప్పు వేసుకుని కాస్త చిక్కగా తోపుపిండిని సిద్ధంచేసుకోవాలి. 2. అటుకుల్ని జల్లించుకుని, కడిగి పెట్టుకోవాలి. స్టవ్‌మీద కడాయిని పెట్టి బెల్లం తరుగు వేసి.. పావువకప్పు నీళ్లుపోయాలి. బెల్లం కరిగి చిక్కనిపాకంలా మారుతున్నప్పుడు అటుకులు,కొబ్బరి తురుము యాలకులపొడి వేసిబాగా కలిపి దగ్గరకు అయ్యాక దింపేయాలి. 3. అటుకుల మిశ్రమం చల్లగా అయ్యాక చిన్నచిననన ఉండల్లా చేసుకుని బియ్యప్పిండి మిశ్రమంలో ముంచి..కాగుతున్న నూనెలో వేసి ఎర్రగా వేయించుకుని తీసుకుంటే చాలు. కమ్మని బూరెలు సిద్ధం.,



# అటుకుల ప్రసాదాలు

## అటుకుల కేసరి

**కావలసినవి :** అటుకులు, చక్కెర- కప్పు చొప్పున, నెయ్యి- అరకప్పు, యాలకుల పొడి-అర చెంచా, జీడిపప్పు, కిస్మిస్- అర కప్పు, కుంకుమ పువ్వు. **తయారీ :** ముందుగా కడాయిలో నెయ్యి వేసి అటుకుల వేయించాలి. వేడి తగ్గాక కొంచెం బరకగా పొడి చేసుకోవాలి. ఇందులో నెయ్యి,కొద్దిగా నీళ్ల పోసి ఉండలు రాకుండా ఉడికించాలి. పంచదార వేస్తూ కలియబెట్టాలి. దగ్గరగా అయ్యాక.. నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్మిస్, కుంకుమ పువ్వు వేసి కలపలాలి. అంతే కేసరి సిద్ధం.

## బెల్లం మిఠాయి



అటుకులు-2 కప్పులు,కొబ్బరి తురుము - కప్పు, బెల్లం-పావుకిలో, నెయ్యి-కప్పు, యాలకుల పొడి-అరచెంచా, నువ్వులు-అరకప్పు, జీడిపప్పు, కిస్మిస్-అర కప్పు, **తయారీ :** జీడిపప్పు, కిస్మిస్ నేతిలో వేయించాలి. బెల్లం పాకం పట్టి.. అందులో కొబ్బరి తురుము, జీడిపప్పు, కిస్మిస్ వేయాలి. కాస్త ఉడకనిచ్చి, అటుకులు, మిగిలిన నెయ్యి వేయాలి. రెండు నిమిషాలు సన్న సెగ మీద ఉంచి, కలియతిప్పి, దించితేసరి, అటుకులు కొబ్బరి బెల్లంతో రుచికరమైన కొబ్బరి మిఠాయి తయారైపోతుంది.

## మోదకం



**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, నెయ్యి-కప్పు, బెల్లం-పావు యాలకుల పొడి-అరచెంచా, జీడిపప్పు, కిస్మిస్-అరకప్పు, నచ్చిన ఫుడ్ కలర్ - కొద్దిగా. **తయారీ :** కడాయిలో కొద్దిగా నెయ్యి వేసి అటుకులు వేయించుకోవాలి. చల్లారాక మెత్తగా గ్రైండ్ చేయాలి. జీడిపప్పు, కిస్మిస్ నేతిలో వేయించాలి. బెల్లం పాకం మిశ్రమంతో మోదకాలు చుట్టుకోవాలి. ఇవి రుచీ, ఆరోగ్యం కూడా.

## అటుకుల లడ్డు

**కావలసినవి :** అటుకులు- రెండు కప్పులు,పంచదార-కప్పు, కొబ్బరితురుము - అర కప్పు, యాలకులపొడి-అర చెంచా, నెయ్యి-తగినంత, జీడిపప్పు, కిస్మిస్-అరకప్పు. **తయారీ :** కడాయిలో కాస్త నెయ్యి వేసి అటుకులు వేయించాలి. అవి కాస్త వేగాక కొబ్బరి తురుము, యాలకుల పొడి వేసి ఇంకాస్త వేయించాలి. చల్లారాక గ్రైండ్ చేసి.. ఒక గిన్నెలోకి తీసుకోవాలి. అందులో జీడిపప్పు, కిస్మిస్, పంచాదార పొడి, నెయ్యి వేయాలి. ఈ మిశ్రమాన్ని బాగా కలియతిప్పి.. చిన్న ఉండలుగా చుట్టుకోవాలి. ఇంకా తియ్యగా కావాలనుకుంటే..మిక్సనడే ఫ్రైట్ జామ్ కొద్దిగా కలపవచ్చు. ఇవి వారం పాటు తాజాగా ఉంటాయి.



## తియ్యటి అటుకులు

**కావలసినవి :** అటుకులు-రెండు కప్పులు, కొబ్బరి పాలు - రెండు కప్పులు, పంచదార-కప్పు, ఆకుపచ్చ ఫుడ్, కలర్-కొద్దిగా.

**తయారీ :** ముందుగా కొబ్బరిని గ్రైండ్ చేసి, అందులోంచి కొబ్బరి పాలు తీయాలి. సన్న సెగ మీద ఈ పాలు మరిగిస్తూ అందులో పంచదార వేయాలి. అది కరిగాక అటుకులు, ఫుడ్ కలర్ వేసికలియతిప్పికొద్దిగా ఉడికించి దించేయాలి. ఈ తియ్యటి ఆటుకుల పైన కాస్త కొబ్బరి కోరు చల్లితే.. రుచి పెరగడమే కాకుండా, మరింత ఆకర్షనీయంగా ఉంటుంది. ★



## నేడు దుర్గమ్మ అలంకరణ

# బాలాత్రిపుర సుందరీదేవి



"హ్రీంకారాసన గర్భితానల శిఖాం సౌః క్లీం కళాం బిభ్రతీం
సౌవర్ణాంబర ధారిణీం వరసుధాధౌతాం త్రినేత్రోజ్జ్వలాం
వందే పుస్తక పాశమంకుశధరాం స్రగ్భూషితాముజ్జ్వలం
త్వాంగౌరీం త్రిపురాం పరాత్పరకళాం శ్రీచక్ర సంచారిణీమ్"

శరన్నవరాత్రి ఉత్సవాలలో మొదటి రోజు దుర్గమ్మ శ్రీ బాలాత్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిస్తుంది. బాలాదేవి మంత్రం సమస్త దేవీ మంత్రాల్లోకెల్లా మొదటిది అయిన బాలాదేవి అనుగ్రహాన్ని పొందితేనే శ్రీ ఆదిపరాశక్తి అనుగ్రహాన్ని పొందగలం. అందుకే దుర్గాదేవిని బాలాత్రిపుర సుందరదేవిగా అలంకరిస్తారు. త్రిపురుని భార్య అయిన త్రిపుర సుందరీదేవి, అంటే ఈశ్వరుడి భార్య అయిన గౌరిదేవి అని అర్థం. మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం త్రిపుర సుందరీదేవి అధీనంలో ఉంటాయి. అభయహస్త ముద్రతో, అక్షమాల ధరించిన ఈమెను ఆరాధిస్తే మనోవికారాలు తొలగిపోతాయి. ఈ తల్లి నిత్యసంతోషం ప్రసాదిస్తుంది. త్రిపుర సుందరీదేవి శ్రీచక్రంలోని త్రిపురాత్రయంలో మొదటి అధిష్టాన దేవతగా భక్తులచే పూజలందు కుంటుంది. షోడశవిద్యకు ఈమే అధిష్టాన దేవతగా నిలిచివుంటుంది. అందుకే ఉపాసకులు బాలా త్రిపుర సుందరీదేవి అనుగ్రహం కోసం బాలార్చన చేస్తారు. సత్సంతానాన్ని అనుగ్రహించే దేవతగా బాలా త్రిపుర సుందరీ దేవి భక్తుల పూజలందుకుని వారిని అనుగ్రహిస్తుంది. ఈ రోజు రెండు నుంచి పదేళ్లలోపు బాలికలను అమ్మవారి స్వరూపంగా పూజచేసి కొత్త బట్టలు పెట్టాలి.

**అలంకారం:** అమ్మవారిని లేత గులాబి వర్ణంతో వున్న పట్టుచీరను అలంకరిస్తారు.

**మంత్రం:** "ఓం ఐం హ్రీం శ్రీం బాలా త్రిపుర సుందర్యైః నమోనమః" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి.

**నివేదన:** అమ్మవారికి పులిహోర, రవ్వకేసరి నివేదన చేసి, త్రిశతీ పారాయణ చేయాలి.

**- భట్టిప్రోలు నటరాజ కుమార్**

## నేడు అటుకుల బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో రెండవ రోజైన అశ్వయుజ శుద్ధ పాడ్యమినాడు అటుకులు పెట్టతారు. కాబట్టి అటుకుల బతుకమ్మ అని పిలుస్తారు. తంగేడు, గునుగు, తదితర పూలను రెండు ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు. **ఈ రోజు నైవేద్యం :** బెల్లం, అటుకులు.

## 'భోగి'లో 'ఏగిలివారంగ' సాంగ్ రిలీజ్



చార్మింగ్ స్టార్ శర్వా 'భోగి'చిత్రంతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్ఠాత్మక పీరియడ్ యాక్షన్ డ్రామాను శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తుండగా, లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమా ప్రమోషన్స్ ఇటీవల విడుదలైన టీజర్‌తో ప్రారంభమ య్యాయి. 'భోగి'మ్యూజికల్ ప్రమోషన్స్ తాజాగా"ఏగిలివారంగ" పాట విడుదలతో ప్రారంభమయ్యాయి. పల్లె వాతావరణాన్ని ప్రతిబింబించే ఈ జానపద గీతం సినిమా నేపథ్యాన్ని అద్భుతంగా పరిచయం చేస్తోంది. మట్టి వాసనతో కూడిన జానపద పాటలను రూపొందించడంలో తన ప్రత్యేకతను చాటుకున్న భీమ్స్ సిసిరోలియో ఈ పాటకు అందమైన బాణీని అందించారు. 1960ల కాలంలో మహారాష్ట్ర- ఆదిలాబాద్ సరిహద్దులోని బొగ్గుల గుట్ట గ్రామం నేపథ్యంలో ఈ పాట సాగుతుంది. అప్పటి పల్లె జీవనాన్ని సహజంగా ఆవిష్కరిస్తూ, ఆ ప్రాంత సంస్కృతి, సంప్రదాయాలు, కులవృత్తులు, గ్రామస్థుల జీవితాలపై పెత్తనం చెలాయించిన స్థానిక భూస్వాముల ప్రభావాన్ని ఈ పాటలో చూపించారు. ఆస్కార్ అవార్డు విజేత చంద్రబోస్ తెలంగాణ సహజమైన మాండలికంలో రాసిన సాహిత్యం ఈ వాస్తవాలను కళ్లకు కట్టినట్లు ఆవిష్కరిస్తుంది. గ్రామంలోని సామాజిక వ్యవస్థ, ప్రజల నిత్యజీవిత అనుభవాలను ఎలాంటి ఆర్భాటాలు లేకుండా, సహజంగా, వాస్తవికంగా తన సాహిత్యంలో ప్రతిబింబించారు.నల్గొండ గద్దర్ నర్సన్న తన వాయిస్ తో పాటకు ప్రాణం పోశారు. తన ప్రత్యేకమైన పల్లె గొంతుతో పాటకు మరింత సహజత్వాన్ని తీసుకొచ్చారుపాటలోని సంగీతం, సాహిత్యంలోని గొప్పదనానికి విజువల్స్ కూడా చక్కగా తోడయ్యాయి. అప్పటి గ్రామీణ వాతావరణాన్ని, పల్లె జీవనశైలిని సహజంగా రీ క్రియేట్ చేశారు. శర్వా, అనుపమ పరమేశ్వరన్ తమ పల్లెటూరి పాత్రల్లో ఎంతో సహజంగా కనిపిస్తూ, సినిమా నేపథ్యానికి చక్కగా సరిపోయారు. దర్శకుడు సంపత్ నంది తన స్టోరీ టెల్లింగ్ తో అద్భుతంగాఆకట్టుకున్నారు

## తెర

## సందీప్ కిషన్ కు జోడీగా కేథరిన్ థ్రెసా

'కరికాల'లో సందీప్ కిషన్‌కి జంటగా కెథరిన్ థ్రెసా అలెగ్జాండర్.. 'కరికాల' లో సందీప్ కిషన్‌కి జంటగా కెథరిన్ థ్రెసా అలెగ్జాండర్.. 'కరికాల'లో సందీప్ కిషన్‌కి జంటగా కెథరిన్ థ్రెసా అలెగ్జాండర్.. శంబాల' లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత నిర్మాతలు మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు దర్శకుడు యుగంధర్ ముని కలిసి మళ్లీ ఓ విజువల్ వండర్‌ను క్రియేట్ చేయబోతోన్నారు. సందీప్ కిషన్ హీరోగా షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు నిర్మాణంలో యుగంధర్ ముని తెరకెక్కిస్తున్న చిత్రం "కరికాల". ఈ మూవీని రెండు చాప్టర్లుగా తెరకెక్కిస్తున్నారు. మొదటి చాప్టర్ 2027 జూలై 2న , రెండో చాప్టర్ 2027 అక్టోబర్ 28న విడుదల కాబోతోన్నట్టుగా మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలో ఇప్పటి వరకు వచ్చిన పోస్టర్‌లు సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. సోషియో ఫాంటసీ, విజువల్ వండర్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రం సందీప్ కిషన్‌కి జోడీగా కేథరిన్ థ్రెసా నటించనున్నారు. ఈ మేరకు హీరోయిన్‌కి వెల్కమ్ చెప్తూ చిత్రయూనిట్ ఓ స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది. సందీప్ కిషన్, కేథరిన్ థ్రెసా అలెగ్జాండర్ తెరపై మొదటి సారిగా కలిసి కనిపించబోతోన్నారు. ఇక



ఈ చిత్రంలో కేథరిన్ థ్రెసా అలెగ్జాండర్ ఓ డిఫరెంట్ రోల్‌ను పోషించబోతోన్నట్టుగా తెలుస్తోంది. వెల్కమ్ ఆన్ బోర్డ్ అంటూ"కరికాల్త టీం స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది.వరల్డ్ క్లాస్ టెక్నాలజీ, అత్యాధునిక విజువల్ ఎఫెక్ట్స్, అద్భుతమైన ప్రొడక్షన్ డిజైన్, అత్యద్భుతమైన కథనంతో కరికాల పాన్ ఇండియన్ సినిమాగా రాబోతోంది.

## 'రణబాలి' గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది,విజయ్ దేవరకొండ



విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ "రణబాలి". ఈ సినిమాకు రాహుల్ సంకృత్యన్ దర్శకత్వం వహిస్తున్నారు. రశ్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తోంది. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై "రణబాలి" సినిమానుప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హ్యూజ్ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఈ నెల 16న విజయదశమి పర్వదినం సందర్భంగా "రణబాలి" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. పెళ్లి చూపులు తర్వాత నేను కంఫర్ట్ గా ప్రమోషన్ చేస్తూ, రెండు మూడు సార్లు కాపీ చెక్ చేసుకుని, రిలీజ్ కు తీసుకొస్తున్న సినిమా ఇది. మా మూవీ బ్యాక్ డ్రాప్ లోనే చాలా సీజీ వర్క్ ఉంది. ప్రీ ప్రొడక్షన్ టైమ్ లోనే మాకు సీజీ వర్క్ ఎంత ఇంపార్టెంట్ అనేది తెలిసింది. రీసెంట్‌గా చెన్నైలో ఒక సీనియర్ జర్నలిస్ట్ తో మాట్లాడుతున్నప్పుడు అప్పట్లో బెంగాల్ లో సంభవించిన కరువు గురించి చెప్పారు. ఎంతోమంది ప్రజలు ఆకలితో చనిపోయారట. కొన్ని అమెరికన్ పత్రికల ద్వారా భారతదేశ పరిస్థితి తెలుసుకున్న అమెరికన్లు బ్రిటీషర్లు ఎలాంటి దారుణ పరిస్థితులు సృష్టించారో తెలుసుకుని తమ దేశ స్వాతంత్రం కోసం పోరాటం ప్రారంభించారట. మన ప్రజల ధైన్యం అమెరికా స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిందని ఆ పాత్రికేయుడు నాతో చెప్పాడు.తన పరిధిలో ఉన్నంత వరకు సినిమాల టికెట్ ధరలను పెంచనివ్వబోనని ఈ సందర్భంగా స్పష్టం చేశాడు. తాను విద్యార్థిగా ఉన్న సమయంలో ఎదుర్కొన్న ఇబ్బందులే ఇందుకు కారణమని విజయ్ వివరించాడు.

## 'బ్లడీ రోమియో' కోసం నాని అల్ట్రాస్టైలిష్ మేకోవర్



నేచురల్ స్టార్ నాని తన నెక్స్ట్ భారీ ఎంటర్‌టైనర్"బ్లడీ రోమియోతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు."ఓజీ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా నాని, సుజీత్ కాంబినేషన్‌లో వస్తున్న తొలి చిత్రం. డార్క్ హ్యూమర్, ఎక్సయిటింగ్ యాక్షన్, విలక్షణమైన పాత్రలతో ఈ సినిమా ప్రేక్షకులను అలరించనుంది. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించడంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. వెంకట్ బోయనపల్లి నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్, యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లేందుకు సిద్ధమవుతోంది. బ్లడీ రోమియో కోసం నాని తన సరికొత్త లుక్‌ను పరిచయం చేశారు. మేకోవర్‌కు సంబంధించిన వీడియోను విడుదల చేస్తూ, తన ప్రత్యేకమైన స్క్రీన్ పర్సనాలిటీని తీర్చిదిద్దడం వెనుక జరిగిన కృషిని ప్రజెంట్ చేశారు. ఇంతవరకు ప్రేక్షకులకు పరిచయమైన తన లుక్‌కు భిన్నంగా, ఈసారి నాని రెట్రో స్టైల్‌లో బోల్డ్ మేకోవర్‌తో కనిపిస్తున్నారు. సినిమా కథకు, పాత్ర స్వభావానికి తగ్గట్టుగా ఈ లుక్‌ను రూపొందించారు.ప్రముఖ సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ ఆలీమ్ హకీమ్ నాని మేకోవర్‌ను ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. కర్లీ ముల్లెట్ హెయిర్‌స్టైల్, టెక్స్చర్డ్ లేయర్స్‌తో పాటు రఫ్‌గా కనిపించే ఫుల్ బియర్డ్‌తో నానికి సరికొత్త లుక్ లో కనిపించారు. డిఫరెంట్ హెయిర్‌స్టైల్ నానికి రెబల్ లుక్‌ను తీసుకొచ్చింది. ఆయన పోషిస్తున్న పాత్రకు ప్రత్యేకమైన యాటిట్యూడ్, పర్సనాలిటీ ఉన్నాయనే ఆసక్తిని ఈ లుక్ కలిగిస్తోంది.తన హీరోలను స్టైలిష్‌గా చూపించడంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సుజీత్.. ఆలీమ్ హకీమ్ సెలూన్‌లో జరిగిన ఈ మేకోవర్ సెషన్‌ను స్వయంగా పర్యవేక్షి ంచారు.

## 'క్రేజీ కల్యాణం' 16న విడుదల



నరేష్ వికె, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "క్రేజీ కల్యాణం". ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం. 2గా ప్యాషనేట్ ప్రొడ్యూసర్ బూసం జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. దసరా పండుగ సందర్భంగా ఈ నెల 16న 'క్రేజీ కల్యాణం' సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. మా "క్రేజీ కల్యాణం" సినిమా కాపీ రెడీగా ఉంది. ఈ నెలలో పెద్ద సినిమాలు ఉన్నందువల్ల థియేటర్స్ దొరకవని 30వ తేదీ రిలీజ్ చేయాలని అనుకున్నాం. అయితే ఆదర్శకుటుంబం సినిమా విడుదల వాయిదా పడటంతో మన సినిమాకు తగినన్ని థియేటర్స్ దొరుకుతాయని ఈ నెల 16వ తేదీకి రిలీజ్ డేట్ మార్చుకున్నాం. మాది తెలంగాణ, మేడ్చల్ దగ్గర బండమైలారం. నేను పుట్టి పెరిగింది అంతా అక్కడే. మా ఫ్యామిలీలో ఆర్ట్ ఫామ్ కు సంబంధించిన రూట్స్ ఉన్నాయి. మా ముత్తాత ఎవరో సంగీత వాయిద్యం పట్టుకుని కథలు చెప్పేవారట. అందులో క్యారెక్టర్స్ లో నటించేవారు. అసిస్టెంట్ డైరెక్టర్ గా వర్క్ చేయలేదు. బ్యాచ్ లర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ కోర్స్ చేశాను. చదువుకునే టైమ్ లో ఫ్రెండ్స్ పెళ్లిళ్లకు వెళ్లేవాళ్లం. చదువుకునే అబ్బాయిలతో పోల్చితే సొసైటీ, పరువు అనే పేర్లు చెప్పి అమ్మాయిలకు త్వరగా పెళ్లిళ్లు చేస్తుంటారు. అమ్మాయిలకు కూడా తమ జీవితాల్లో ఏదో ఒకటి సాధించాలని, బాగా చదువుకోవాలని డ్రీమ్స్ ఉంటాయి. కానీ వాళ్ల పేరెంట్స్ త్వరగా పెళ్లి చేస్తారు. మిగతా క్లాస్ మేట్స్ అంతా ఆ పెళ్లికి అతిథులుగా వచ్చి హ్యాపీగా ఉంటే ఆ అమ్మాయి మాత్రం పెళ్లికూతురిలా ఉంటుంది. అక్క, చెల్లి, అమ్మ, నానమ్మ..ఇలా నా కుటుంబంలోని మహిళల మధ్యలో పెరిగిన నాకు అమ్మాయి మనసు కోణంలో కథ చెప్పాలని అనిపించింది.

## 'అ' థ్రిల్ల్ చేస్తుంది: రాహుల్ విజయ్



రాహుల్ విజయ్, అర్చన అయ్యర్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న 'అఖి' '(ఏహెచ్)' సినిమాపై ఇప్పటికే మంచి బజ్ నెలకొంది. అడివి శేష్ విడుదల చేసిన సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌కు మంచి స్పందన రావడంతో పాటు. ఈ చిత్రాన్ని అక్టోబర్ 30న థియేట్రి కల్ విడుదల చేస్తున్నారు.ఈ సందర్భంగా లిరిసిస్ట్ సుమన్ మాట్లాడుతూ ఇది నా తొలిపాట. శ్రీచరణ్ నాకు ఈ అవకాశం ఇచ్చాడు. నాలోని పాటల రచయితను మీకు ఈ సినిమాతో పరిచయం చేస్తున్నాడు. సింగర్ షణ్ముఖ్ మాట్లాడుతూ శ్రీచరణ్ పాకాల నన్ను నమ్మి ఈ పాట పాడే అవకాశం ఇచ్చాడు. ఈ పాట ఈ సినిమాలో చాలా స్పెషల్‌గా ఉంటుంది. కో ప్రొడ్యూసర్ అభినవ్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ ఇంత బాగా రావడానికి కారణమైన ఆర్టిస్ట్‌లకు,టెక్నిషియన్స్‌కు నా కృతజ్ఞతలు. నిర్మాత గ్యారీ బీహెచ్ మాట్లాడుతూ ఈ పాట అందరికి నచ్చుతుందని నమ్ముతున్నాను. స్నేహితులు అందరం కలిసి ఈ సినిమా చేస్తున్నాం. ఈ ప్రాజెక్ట్‌లో బాగమైనందుకు గర్వంగా ఉంది. శ్రీచరణ్ పాకాల మాట్లాడుతూ ఈ సినిమా నా కెరీర్‌లో వెరీ వెరీ స్పెషల్. రాహుల్ విజయ్, అర్చన పర్ఫార్మెన్స్ గురించి మాట్లాడుకుంటారు. ఫ్రెండ్స్ అందరూ కలిసి ఈ సినిమాను ప్రొడ్యూస్ చేశారు. వెరీ టాలెంటెడ్ పీపుల్ అందరూ. దర్శకుడు సాయి చూడటానికి సున్నితంగా ఉంటాడు కానీ ఈయన చేసిన క్రైమ్ థ్రిల్లర్ చూస్తే అందరూ షాక్ అవుతారు. దర్శకుడు సాయి బాలి మాట్లాడుతూ రాహుల్ విజయ్ ఎంతో ఏమేజింగ్ యాక్టర్. కథ చెప్పినప్పుడు వెంటనే ఓకే అన్నాడు. ఎంతో క్రమశిక్షణ గల ఆర్టిస్ట్. నేను ఎంత ఇబ్బంది పెట్టినా ఎంతో సపోర్ట్ చేశాడు. హీరోయిన్ అర్చన అయ్యర్ బ్యూటిఫుల్ ఆర్టిస్ట్. ఆమె పర్ఫార్మెన్స్ ఈ సినిమాలో కొత్తగా ఉంటుంది.



## ఆర్కిటిక్ ఓపెన్‌లో ఓటమితో సింధు నిష్క్రమణ

**ఫిన్లాండ్:** ఆర్కిటిక్ ఓపెన్ 2026, ఉత్కంఠభరితమైన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ప్లేయర్ ఓటమితో పీవీ సింధు టోర్నీ నుండి నిష్క్రమించింది. రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత సింధు ఫిన్లాండ్‌లో జరిగిన ఆర్కిటిక్ ఓపెన్ సూపర్ 500 టోర్నమెంట్ క్వార్టర్ ఫైనల్స్‌లో థాయ్‌లాండ్‌కు చెందిన టాప్ సీడ్, ప్రపంచ నంబర్ 5 రాట్చానోక్ ఇంటానన్‌తో మూడు గేమ్‌లలో ఓడిపోవడానికి ముందు గట్టిగా పోరాడింది. నాలుగేళ్ల తర్వాత జరిగిన వారి మొదటి ముఖాముఖిలో, మాజీ ప్రపంచ ఛాంపియన్ ఇంటానన్, ఆరో సీడ్ సింధును ఒక గంట రెండు నిమిషాల పాటు సాగిన ఉత్కంఠభరితమైన మూడుగేమ్‌ల పోరులో 21-11, 19-21, 21-18 తేడాతో ఓడించింది.

ఈ విజయంతో హెడ్‌టుహెడ్ రికార్డులో ఇంటానన్, సింధుపై 10-4 ఆధిక్యంలో నిలిచింది. అంతకుముందు, మహిళల సింగిల్స్ పోటీలో జపాన్‌కు చెందిన రికో గుంజిని ఓడించి సింధు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది. జూలైలో జపాన్ ఓపెన్ సూపర్ 750 టైటిల్ గెలుచుకున్న హైదరాబాద్‌కు చెందిన 31 ఏళ్ల సింధు, రెండో రౌండ్‌లో గుంజిపై 21-15, 21615 తేడాతో విజయం సాధించింది. అలాగే పురుషుల డబుల్స్ జోడీ కృష్ణ ప్రసాద్ గరగ-పృథ్వీ కృష్ణమూర్తి రాయ్ కూడా క్వార్టర్ ఫైనల్స్‌లో డెన్మార్క్‌కు చెందిన క్రిస్టియన్ ఫాస్ట్ క్యేర్-రాస్మస్ క్యేర్ చేతిలో 13-21, 14-21 తేడాతో ఓడిపోయి టోర్నమెంట్ నుండి నిష్క్రమించారు. దీంతో, ఫిన్లాండ్ పోటీలో భారత ప్రయాణం ముగిసింది.



## వరల్డ్ బౌల్స్ ఛాంపియన్: పుతుల్‌కు కాంస్యం

**గ్లాస్గో (యునైటెడ్ కింగ్‌డమ్):** ఆస్ట్రేలియాలోని న్యూ సౌత్ వేల్స్‌లోని క్లబ్ బర్వామ్‌లో శనివారం జరిగిన 2026 వరల్డ్ బౌల్స్ ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్స్ సెమీఫైనల్స్‌లో పుతుల్ సోనోవాల్ అద్భుతమైన పరుగుకు ముగింపు పడింది. అతను ప్రపంచ 3వ ర్యాంకర్ అయిన స్కాటిష్ ఆటగాడు ఇయాన్ మెక్‌లీన్ చేతిలో వరుస సెట్లలో (5-8, 4-8) ఓటమి పాలై కాంస్య పతకంతో సరిపెట్టుకున్నాడు. వరల్డ్ బౌల్స్ అనుబంధ దేశాలన్నింటి నుండి జాతీయ సింగిల్స్ ఛాంపియన్‌లు పాల్గొనే వార్షిక అగ్రశ్రేణి ఈవెంట్ అయిన ఈ పోటీలో భారతదేశానికి ఇది మొట్టమొదటి పతకం. కొన్ని నెలల క్రితం కామన్వెల్త్ గేమ్స్ పతకాన్ని కోల్పోయిన పుతుల్, ఈ టోర్నమెంట్‌లో అద్భుతంగా రాణించి, 7 మ్యాచ్‌లకు 6 విజయాలతో తన గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. అతను తన మంచి ఫామ్‌ను కొనసాగిస్తూ, క్వార్టర్ ఫైనల్స్‌లో సింగపూర్‌కు చెందిన హారిమన్ యుయెన్‌పై హోరాహోరీగా (4-4, 6-5) విజయం సాధించి ఈ చారిత్రాత్మక పతకాన్ని ఖరారు చేసుకున్నాడు. సెమీఫైనల్స్‌లో నాలుగుసార్లు ప్రపంచ పతక విజేత అయిన ఇయాన్‌తో పోరాడటంలో విఫలమైనప్పటికీ, అతను ఇప్పటికే భారత్‌కు మొట్టమొదటి పతకాన్ని సాధించాడు. గతసారి అతను ఫిజీకి చెందిన, చివరికి రజత పతకం సాధించిన రజనేష్ ప్రసాద్ చేతిలో క్వార్టర్ ఫైనల్‌లో ఓటమి చవిచూశాడు. ఇక మహిళల సింగిల్స్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన బంగిత హాజారిక, ఏడు మ్యాచ్‌లలో నాలుగు విజయాలతో నాలుగో స్థానంతో తన గ్రూప్‌ను దాటలేకపోయింది.

## వెస్టిండీస్‌తో నేడు మూడో టి20
## టీమిండియాలో ముగ్గురికి నో ఛాన్స్!

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో ఒకటి గెలిచి, మరొకటి ఓడిన టీమిండియా మరో కీలక పోరుకు సిద్ధమైంది. ఇండోర్ వేదికగా ఆదివారం జరిగే మూడో టీ20లో పర్యాటక వెస్టిండీస్‌తో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని భారత జట్టు అమీతుమీ తేల్చుకోనుంది. తొలి టీ20లో పూర్తి ఆధిపత్యం చెలాయించిన టీమిండియా, రెండో టీ20లో వెస్టిండీస్ అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో ఖంగుతిన్నది. దీంతో ఎలాగైనా మూడో టీ20 గెలిచి సిరీస్‌లో ఆధిక్యం సాధించాలనే పట్టుదలతో భారత్ జట్టు ఉంది. మరోవైపు అద్భుత ప్రదర్శనతో రెండో టీ20లో విజయం సాధించిన వెస్టిండీస్ అదే జోరు కొనసాగించాలనే పట్టుదలతో ఉంది. దాంతో ఈ మూడో టీ20పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మూడో టీ20లో టీమిండియా కాంబినేషన్‌లో ఎలాంటి మార్పులు జరిగే అవకాశం కనిపించడం లేదు. తొలి రెండు టీ20ల్లో కొనసాగించిన కాంబినేషన్‌తో టీమిండియా బరిలోకి దిగే అవకాశం ఉంది. వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో విఫలమైన సంజూ శాంసన్ విధ్వంసకర హాఫ్ సెంచరీతో ఫామ్‌లోకి వచ్చాడు. కాబట్టి వైభవ్ సూర్యవంశీకి మరోసారి నిరాశే ఎదురవ్వనుంది. సిరీస్ గెలిచే వరకు అతను బెంచ్‌కే పరిమితం కానున్నాడు. మిగతా కాంబినేషన్‌లో కూడా పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. మయాంక్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్‌నే పేసర్లుగా కొనసాగించనుడగా, నమన్ ధీర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ స్పిన్ బాధ్యతలు పంచుకోనున్నారు. అయితే తొలి రెండు టీ20ల్లో నిరాశపర్చిన శివమ్ దూబే స్థానంలో నితీష్ కుమార్‌ని తీసుకోవచ్చు. బ్యాట్‌తో పాటు బంతితో తేలిపోతున్న శివమ్ దూబేను పక్కన పెట్టాలనుకుంటే నితీష్ అవకాశం దక్కుతుంది. లేదంటే నితీష్‌తో పాటు రవి బిష్ణోయ్, ప్రిన్స్ యాదవ్‌లకు మరోసారి నిరాశే ఎదురుకానుంది. తొలి టీ20లో మయాంక్ యాదవ్ నిరాశపర్చినా, రెండో టీ20లో ఆకట్టుకున్నాడు. మూడు వికెట్లతో అదిరిపోయే ఆరంభాన్ని అందించాడు. కానీ మిగతా బౌలర్లు ఆశించిన రీతిలో రాణించలేకపోయారు. విపరీతమైన డ్యూ కారణంగా చేతులెత్తేసారు. సంజూ, అభిషేక్ ఓపెనింగ్ చేయనుండగా, ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్, శివమ్ దూబే, తిలక్ వర్మ, నమన్ ధీర్, అక్షర్ పటేల్ మిడిలార్డర్‌లో ఆడనున్నారు. వెస్టిండీస్‌తో రెండో టీ20కి భారత తుది అంచనా జట్టులో సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్(కెప్టెన్), తిలక్ వర్మ(వైస్ కెప్టెన్), శివమ్ దూబే/నితీష్ కుమార్ రెడ్డి, నమన్ ధీర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, మయాంక్ యాదవ్ ఉన్నారు.



ఆట



## అథ్లెటిక్స్ ఓపెన్ నేషనల్స్.. మణికాంతకు స్వర్ణం

**న్యూఢిల్లీ:** జాతీయ ఓపెన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో స్ప్రింటర్ మణికాంత హోబ్లిధర్ 100 మీటర్ల పరుగులో స్వర్ణ పతకం గెలుచుకుని, అత్యంత వేగవంతమైన పురుష అథ్లెట్‌గా నిలిచాడు. ఢిల్లీలో జరిగిన ఈ పోటీల్లో అతను 10.25 సెకన్ల సమయంతో అగ్ర బహుమతిని గెలుచుకుని, గత సంవత్సరం తన టైటిల్‌ను నిలబెట్టుకున్నాడు, కానీ గత సంవత్సరం నెలకొల్పిన తన సొంత మీట్ రికార్డు అయిన 10.19 సెకన్లను మెరుగుపరచడంలో విఫలమయ్యాడు. ఉదయం సెషన్‌లో అంతకుముందు, SSCB రేస్ వాకర్ సెర్విన్ సెబాస్టియన్‌కు తీవ్ర నిరాశ ఎదురైంది. పురుషుల 20 కిలోమీటర్ల రేస్ వాక్‌లో సెబాస్టియన్ మొదటి స్థానంలో ముగింపు రేఖను దాటినప్పటికీ, సాంకేతిక నియమాల ఉల్లంఘన కారణంగా విధించిన రెండు నిమిషాల పెనాల్టీ, స్వర్ణం గెలవాలన్న అతని ఆశలను నీరుగార్చింది. అతను చివరకు 1:32:46.00 సమయంతో నాలుగో స్థానానికి పడిపోయాడు. పురుషుల హాఫ్ మారథాన్ రేస్ వాక్‌లో సూరజ్ పవార్ విజేతగా ప్రకటించబడ్డాడు.



## షాంఘై మాస్టర్స్‌లో రౌండ్ ఆఫ్ 32కు జోడార్

**షాంఘై:** షాంఘై మాస్టర్స్‌లో శనివారం జరిగిన తమ రెండో రౌండ్ పోరులో రఫెల్ జోడార్ తోపాటు, ఫెలిక్స్ ఆగర్ అలియాసిమ్‌లు వెనుకబడిన స్థితి నుంచి పుంజుకుని విజయాలు నమోదు చేసి రౌండ్ ఆఫ్ 32కు చేరుకున్నారు. 12వ సీడ్ జోడార్, థియాగో అగస్టిన్ టిరాంటెను 4-6, 6-2, 6-3 తేడాతో ఓడించి, తన తొలి మ్యాచ్‌లోనే తదుపరి రౌండ్ లోకి ప్రవేశించాడు. మొదటి సెట్‌ను కోల్పోయిన తర్వాత, ఆ స్పానిష్ ఆటగాడు రెండవ సెట్‌లో తన మొదటి సర్వ్ పాయింట్లలో 93 శాతం గెలుచుకున్నాడు. అతను మ్యాచ్ సమయంలో ఎదుర్కొన్న 10 బ్రేక్ పాయింట్లలో తొమ్మిదింటిని కాపాడుకోవడమే కాకుండా, తన ప్రత్యర్థి సర్వ్‌ను మూడుసార్లు బ్రేక్ చేసి ఘన విజయాన్ని అందుకున్నాడు. మరోవైపు, ఆగర్‌అలియాసిమ్, కామిలో ఉగో కారబెల్లి నుండి గట్టి పోటీని ఎదుర్కొని, రెండు గంటల 58 నిమిషాల పాటు సుదీర్ఘంగా సాగిన పోరులో 4-6, 7-6(1), 7-5 తేడాతో విజయం సాధించాడు. జోడార్ ఈ సీజన్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. జనవరిలో ర్యాంకింగ్స్‌లో టాప్100 నుండి13వ స్థానానికి ఎగబాకి, టాప్ 10లోకి ప్రవేశించాలని చూస్తున్నాడు.

## చైనా ఓపెన్‌లో స్వియాటెక్ ఓటమి
### సెమీఫైనల్‌లోకి ఎలిస్



**బీజింగ్:** చైనా ఓపెన్ 2026 క్వార్టర్ ఫైనల్‌లో బెల్జియంకు చెందిన ఎలిస్ మెర్టెన్స్, పోలాండ్‌కు చెందిన ఇగా స్వియాటెక్‌ను 7-6 (0), 6-3 తేడాతో ఓడించి సంచలనం సృష్టించింది. ప్రపంచ ర్యాంకింగ్‌లో 19వ స్థానంలో ఉన్న ఆరుసార్లు గ్రాండ్‌స్లామ్ విజేతను ఓడించడానికి ఒక గంట 50 నిమిషాలు తీసుకుని, తన కెరీర్‌లో మూడవ డబ్ల్యూటిఎ 1000 సెమీఫైనల్‌కు మరియు 2021 తర్వాత మొదటిసారిగా చేరుకుంది. ఈ టోర్నమెంట్‌లో మెర్టెన్స్ ఓడించిన మూడవ గ్రాండ్ స్లామ్ విజేత స్వియాటెక్. అంతకుముందు ఆమె జెలెనా ఒస్టాపెంకో మరియు కోకో గాఫ్‌లను ఓడించింది. అలాగే ఉక్రెయిన్‌కు చెందిన ఎలినా స్విటోలినాను 6-3, 7-6 (6) తేడాతో ఓడించిన మెర్టెన్స్, ఫైనల్‌లో స్థానం కోసం ఇప్పుడు స్వదేశీ క్రీడాకారిణి జెంగ్ క్విన్వెన్‌తో తలపడనుంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.